నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
హనుమకొండ
సోమవారం | మే 20, 2024 | www.navatelangana.com

వివిధ పార్టీల నుంచి సీపీఐ(ఎం)లో చేరికలు

నవతెలంగాణ-ఐనవోలు

మండలంలోని ఒంటిమామిడిపల్లిలో పార్టీ మండల కమిటీ సభ్యులు కొంకాల నారాయణరెడ్డి అధ్యక్షతన సుందరయ్య 39వ వర్ధంతి సభ జరిగింది. సందర్భంగా మండలంలోని వివిధ పార్టీల నుంచి సీపీఐ(ఎం) పార్టీలోకి మాదాసి ప్రభాకర్, మడిగే నాగరాజు, బి సుధాకర్ గౌడ్, గుంశావళి, ఏసీ రెడ్డి, రాజిరెడ్డి, ఆవునూరి వెంకటాద్రి వీరితో పాటు 10 కుటుంబాలు చేరారు. వీరందరికీ ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐనవోలు మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన సుందరయ్య జీవితం మొత్తం పేదలు కష్టజీవుల రాజ్యం కోసం పరితపించారని వారన్నారు. అలాంటి మహానేత వర్ధంతి సందర్భంగా పార్టీలో చేరడం అభినందనీయమన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.ములకలగూడెం, ఐనవోలు, వెంకటాపురం, గర్నెపెల్లి లో సుందరయ్య వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కొంకాల నారాయణరెడ్డి, గుండె కారి బాబురావు, గబ్బెట రామ్ కుమార్, నాగరాజు, వరికల్ గోపాల్ రావు, గుండెకారి చిన్న



మహేందర్, మడిగే మానస, మాదాసి పోచమ్మ, సరోజన, మచ్చ ఎల్లమ్మ, మారేపల్లి బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.



నీట మునిగిన ప్రభుత్వ పాఠశాల

నవతెలంగాణ కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధి ఎస్సార్ నగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఇటీవల కురుస్తున్న వర్షాలకు పూర్తిగా నీట మునిగింది. ప్రభుత్వం ఒక ప్రక్కన అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ప్రభుత్వ పాఠశాలను అభివృద్ధి చేస్తున్నా ఎస్సార్‌నగర్‌లోని పాఠశాలకు మాత్రం వర్షాకాలంలో ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఈసారైనా పాఠశాలలు తెరిచే సమయంలో వరద నీటి కష్టాలు తీర్చి విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

పట్ట భద్రుల శాసన మండలి ఉప ఎన్నికకు పోస్టల్ బ్యాలెట్ ను ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య అన్నారు. వరంగల్-ఖమ్మం-నల్గొండ పట్టభద్రుల నియోజ కవర్గం శాసనమండలికి మే 27 న జరుగనున్న ఉపఎన్నికలలో పోస్టల్ బ్యా లెట్ వినియోగిం చుకునేందుకు ఓటర్ ఫెసిలి టేషన్ సెంటర్ ను వరంగల్ ములుగు రోడ్‌లోని లాల్ బహదూర్ కళాశాలలో ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య నేడొక ప్రకటన లో తెలిపారు.ఈ నెల 21 నుండి 24 తేదీ వరకు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసినమని కలెక్టర్ తెలిపారు.



కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి బ్లాక్ మెయిలర్

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

నవతెలంగాణ-పర్వతగిరి

పట్టభద్రుల కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఒక బ్లాక్ మెయిలర్ అని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వర్ధన్నపేట నియోజక వర్గంలోని ఎంఎంఎ గార్డెన్స్‌లో ఆదివారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నిక నియోజకవర్గ స్థాయి ఎన్నికల సన్నాహక స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ ఈ ఉప ఎన్నికలో నిలబడ్డ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒక బ్లాక్ మెయిలర్ అతన్ని పట్టభద్రులు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలుపించాలి అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గంలో వివిధ మండలాల నుండి మండల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పట్టభద్రులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



ఇల్లందలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996 ఎస్సెస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ఆదివారం కన్నుల పండువగా జరిగింది. అలనాటి గుర్తుగా గురువులతో కలసి విద్యార్థులు పాఠశాలలో మొక్కలునాటారు. 75మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో బ్యాచ్ మేట్స్ చదువుకునే రోజులను గురు చేసుకుని గురువులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాటి ప్రధానో పాధ్యాయుడు జయపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, రవికుమార్, శ్రీహరి, శ్రీనివాస్, సూర్యనారాయణ, రమేష్ బాబు, కత్తి కుమారస్వామి, లక్ష్మినారాయణ, పూర్వ విద్యార్థులు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు, బీఆర్ఎస్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, ప్రముఖ యోగా గురు పోషాల శ్రీనివాస్, శ్రీపాద రాము, నూక శ్రీధర్, కుమ్మం శోభన్ బాబు, ఉపేందర్, నాగరాజు, వేణు, విద్యాసాగర్, వేణు, రాజు, సారంగపాణి, సురేష్, లావణ్య, దీప, లలిత, జీవనజ్యోతి, సునీత, రజిత. తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

నవతెలంగాణ-కాశిబుగ్గ

ప్రభుత్వ పాఠశాలలో శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్య లభిస్తుందని మైత్రి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు మెరుగు సుభాష్ అన్నారు. కాశిబుగ్గలోని నరేంద్ర నగర్ ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థిని వీరబత్తిని మనస్విని ఇటీవల పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 9.8 జీపిఏ సాధించారు. ఈ సందర్భంగా ఆదివారం మైత్రి వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థిని మనస్విని, ఆమె తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి నగదు అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు ఎన్ని కష్టాలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొన్నప్పుడే జీవితంలో విజయం సాధించవచ్చునన్నారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు కోరుట్ల శ్రీనివాస్, ముడతనపల్లి రవీందర్, వెలిశెట్టి ప్రశాంత్, ఆమంచ రవికుమార్, గడ్డం రవీంద్రనాథ్, చిందం గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇతర జిల్లాల కేటాయింపుతో...

'టెట్'పై ఎస్జీటీల్లో తీవ్ర అసంతృప్తి



వ్యయప్రయాసాలపై ఆందోళన

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

'టెట్' (టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్) పరీక్షను పదోన్నతులాశించే సెకండరీ గ్రేడ్ టీచర్లు (ఎస్‌జిటి) అందరూ రాయాల్సిందేనన్న ఉత్తర్వుల నేపథ్యంలో పెద్ద ఎత్తున 'టెట్'ను ఇన్‌సర్వీస్ ఎస్‌జిటీలు రాస్తున్నారు. ఈ నెల 21వ తేదీ నుంచి 29వ తేదీ వరకు ఈ పరీక్షలను విద్యా శాఖ నిర్వహిస్తున్నంది. ఆన్‌లైన్ పరీక్ష కావడంతో ఆందోళన చెందుతున్న టీచర్లకు దీనికి సంబంధించిన పరీక్షా కేంద్రాల కేటాయింపు సొంత జిల్లాలో కనీసం ఉమ్మడి జిల్లాలో కాకుండా ఇతర జిల్లాలను కేటాయించడంతో ఈ పరీక్షలు రాయడానికి తీవ్ర వ్యయప్రయాసాలకు గురయ్యే పరిస్థితి ఉత్పన్నమైంది. ఉమ్మడి వరంగల్‌లో పని చేస్తున్న టీచర్లకు హైద్రాబాద్, కరీంనగర్, ఖమ్మం తదితర జిల్లాల్లో పరీక్షా కేంద్రాలను కేటాయించడంతో ఆందోళనకు గురవుతున్నారు. ఆన్‌లైన్ పరీక్షలపై అవగాహన లేకపోవడం ఒక కారణమైతే దూరంగా వున్న జిల్లా కేంద్రాల్లో పరీక్ష కేంద్రాలుగా నిర్ణయించడంతో టీచర్లు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారు. 2009 తరువాత నియామకమైన టీచర్లకు 'టెట్' నిర్వహిస్తే సరిపోయేదని, అందరికీ 'టెట్' నిర్వహించడం బాధ్యం కాదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

డీఎస్సీ పరీక్ష రాయాలంటే అభ్యర్థులు 'టెట్' క్వాలిఫై ఉండాలన్న నిబంధనతో 2009 నుండి 'టెట్'ను నిర్వహిస్తున్నారు. డీఎస్సీ 1998లో టీచర్లుగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు 'టెట్'కు సంబంధమే లేదు. తొలుత డీఎస్సీ రాసే అభ్యర్థులకు 'టెట్' క్వాలిఫై అయితేనే ఉద్యోగాలనే నిబంధన వుండగా, తాజాగా పదోన్నతులకు సైతం ఈ నిబంధనను వర్తింపచేశారు. 2009 తరువాత నియమితులైన ఉపాధ్యాయులకే దీన్ని వర్తింపచేయాల్సి వుండగా, ఇందుకు భిన్నంగా 2009కి ముందు టీచర్లుగా నియమితులైన వారికి కూడా 'టెట్' వర్తింపచేయడం పట్ల టీచర్లలో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఈ వ్యవహారంపై ఉపాధ్యాయ సంఘాలు సరైన విధంగా స్పందించడం లేదన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

ఆన్‌లైన్ పరీక్షలపై అభ్యంతరాలు

సెకండరీ గ్రేడ్ టీచర్లు ఎల్‌ఎఫ్‌ఎల్ హెడ్‌మాస్టర్ పదోన్నతి పొందడానికి 'టెట్' అర్హత అవసరం లేదన్న నియమం వుండగా, స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులు పొందాలంటే మాత్రం 'టెట్' క్వాలిఫై వుండడం తప్పనిసరన్న నిబంధన వుంది. దీంతో పదోన్నతుల కోసం 'టెట్' పరీక్ష రాయడానికి ఎస్‌జిటిలు సన్నద్ధమయ్యారు. ఇది ఆన్‌లైన్‌లో నిర్వహించడంపై కూడా ఉపాధ్యాయుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. ఆన్‌లైన్ పరీక్షలు రాయడంలో చాలా మంది టీచర్లకు అవగాహన లేకపోవడం ఇబ్బందికరంగా పరిణమించింది. దీంతో ఎస్‌జిటిల్లో ఆందోళన వ్యక్తమవుతుంది. ఈ ఆన్‌లైన్ పరీక్షలు రాయడానికి టీచర్లకు అవగాహన కల్పించడంలోనూ ప్రభుత్వం, విద్యాశాఖ విఫలమైంది. పదోన్నతులు ఇవ్వడానికి అనవసరమైన నియమ, నిబంధనలు పెడుతున్నారన్న అభిప్రాయాలు సైతం ఉపాధ్యాయ వర్గాల్లో వినిపిస్తున్నాయి.

పరీక్ష రాయాలంటే వ్యయప్రయాసాలు తప్పవు..

'టెట్' పరీక్షను ఈనెల 21వ తేదీ నుండి 29వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన చాలా మంది ఎస్‌జిటిలకు హైద్రాబాద్, కరీంనగర్, ఖమ్మం తదితర దూర ప్రాంతం జిల్లాలను కేటాయించడం పట్ల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. పరీక్ష రాయడానికి ఇంత వ్యయప్రయాసాలకు గురవడం అవసరమా ? అన్న భావనలో ఉపాధ్యాయులున్నారు.ఏదేమైనా పరీక్ష రాయాలంటే రానుపోనూ ఖర్చులే అధికమయ్యేట్లున్నాయని టీచర్లు ఆందోళనకు గురవుతున్నారు. హాల్ టికెట్‌లను డౌన్‌లోడ్ చేశాక పరీక్ష కేంద్రాలను చూసి టీచర్లు అవాక్కయ్యారు. ఇంత దూరం వెళ్లి పరీక్షలు రాయాలా ? అని వాపోతున్నారు. ఏదేమైనా 'టెట్' పరీక్ష రాయడానికి రుసుము చెల్లించినా చాలా మంది టీచర్లు గైర్హాజరయ్యే అవకాశాలున్నాయని ఉపాధ్యాయవర్గాల్లో చర్చ జరుగుతుంది. ఏదేమైనా 'టెట్' వ్యవహారంపై మరోమారు రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని టీచర్లు కోరుతున్నారు.

పుచ్చలపల్లి సుందరయ్య జీవితం స్ఫూర్తిదాయకం

వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్ రంగయ్య

నవతెలంగాణ-వరంగల్

పుచ్చలపల్లి సుందరయ్య జీవితం స్ఫూర్తిదాయకమని సిహెచ్ రంగయ్య అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని ఉర్సుగుట్ట సీపీఐ (ఎం) జిల్లా కార్యాలయం రామా సురేందర్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వలదాసు దుర్గయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో రంగయ్య మాట్లాడారు. సుందరయ్య బాల్యం నుండే క్రమశిక్షణ, దేశభక్తి కలిగి ఉన్నాడని తెలిపారు. చిన్నతనంలోనే కుల వివక్షకు వ్యతిరేకంగా మంచినీళ్ల కోసం పోరాడారని, సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేశారని తెలిపారు. గాంధీజీ పిలుపునందుకొని స్వాతంత్ర పోరాటంలో పాల్గొన్నారని, కమ్యూనిస్టు ఉద్యమానికి ఆకర్షితులై సమాజంలో దోపిడీ పోవాలని సమసమాజం రావాలని ఆశించి దానికోసం కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించి ముఖ్యంగా దక్షిణ భారత దేశంలో ఉద్యమానికి ప్రధాన పాత్ర పోషించారని కొనియాడారు. ఈ సమావేశంలో ఎస్‌ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్, స్థానిక నాయకులు కార్యకర్తలు కిరణ్, శ్రీను, కుమారస్వామి, విజయ్, మోషేకి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మూర్తి విప్లవ జన నేత పుచ్చల పల్లి సుందరయ్య అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఆరూరి కుమార్ అన్నారు. వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధి 29 డివిజన్ రామన్నపేట రఘునాథ్ కాలనీలో సీపీఐ (ఎం) కార్యాలయంలో ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమం లో శాఖ కార్యదర్శి రమేష్, దామర శ్రీనివాస్, కేకే రమేష్, బోయపల్లి గాలయ్య, ఓడపల్లి రవి, సౌర వానందం, శివ, శంకర్, వీరస్వామి, కుమా రస్వా మి, కిరణ్, సింగారపు సుమన్ పాల్గొన్నారు.

కాశిబుగ్గ : దోపిడీ వర్గాలకు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం చివరి వరకు పోరాడిన పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకురాలు కాసు మాధవి పిలుపునిచ్చారు. సీఐటీయూ వరంగల్ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి అధ్యక్షతన ఆదివారం కరీమాబాద్‌లో సుందరయ్య 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాసు మాధవి హాజరై సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, సిఐటియు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీలో చేరిన సుందరయ్య తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నైజాం సర్కార్‌కు వ్యతిరేకంగా పోరాడారన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం తనకు సంతానం కలగకుండా కుటుంబ నియంత్రణ చేసుకొని తన యావదాస్తిని పేదలకు పంపిణీ చేశారన్నారు. కార్మికులను కర్షకులకు ఐక్యం చేసి దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప నాయకుడు అన్నారు.



కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎండి జుబేదా, లక్ష్మి, రాఘవరెడ్డి, రవీందర్, రతన్ గౌడ్, ఇస్మాయిల్, యాకూబ్ పాషా, పెంటయ్య, రంజాన్, యాదగిరి, బాబు, రామస్వామి, మహేష్, హుస్సేన్, రాజమౌళి, ప్రభాకర్, సదానందం, కిరణ్, మురళి, మల్లేశం, గోపాల్ పాల్గొన్నారు.

నర్సంపేట : పేదల ఆశాజ్యోతి సుందరయ్య త్యాగం మరువలేనిదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య అన్నారు. ఆదివారం మండలంలోని ఇటుకాలపెల్లి గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సుందరయ్య 39వ వర్ధంతి నిర్వహించి పూలమాలలతో నివాళులు అర్పించారు.కార్యక్రమంలో సీపీఐ (ఎం) గ్రామ కార్యదర్శి ఎస్కే అన్వర్, పెండ్యాల సారయ్య, మాంకాల శ్రీనివాస్, బసికే మొగిలి,గోనె మల్లారెడ్డి, నీరెడ్డి, బాల కొమురు,ఎల్లకొమ్మాలు, కస్తూరి రాజు తదితరులు పాల్గొన్నారు. ఆదర్శ నేత పుచ్చలపెల్లి సుందరయ్య అందించిన స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొరబోయిన కుమారస్వామి అన్నారు. సీపీఐ(ఎం) కార్యాలయంలో సుందరయ్య 39వ వర్ధంతి నిర్వహించారు.

ఖానాపురం : స్వాతంత్ర్య సమర యోధుడు, వీరు తెలంగాణ విప్లవ సారధి పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను కొనసాగించాలని వ్యవసాయ సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య సమ్మయ్య అన్నారు. ఆదివారం మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో సుందరయ్య 39వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా సమ్మయ్య మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ (ఎం) జిల్లా కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ ముంజల సాయిలు, గ్రామ కార్యదర్శి గాదరి మల్లయ్య, ముంజాల రమేష్ రవి, కార్యదర్శి సోమయ్య రవి, చారి మల్లయ్య, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండి : పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను సాధిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈసంపల్లి బాబు అన్నారు. సుందరయ్య 39వ వర్ధంతిని గిర్నిబావిలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు పుచ్చకాయల నరసింహారెడ్డి, పుచ్చకాయల కష్టారెడ్డి, అక్కపెల్లి సుధాకర్, చల్లా నరసింహారెడ్డి, కోడం రమేష్, కల్వాల సుధీర్, పొన్నం రాజు, కటకం సాంబమూర్తి, శివరాత్రి సాంబయ్య పాల్గొన్నారు.

జీపీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

గ్రామపంచాయతీ ఉద్యోగ,కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఆదివారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పర్వతగిరి నకిరేకంటి రామచందర్ అధ్యక్షతన ఆదివారం గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య పాల్గొని మాట్లాడారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులకు ప్రభుత్వాలు ఎన్ని మారిన ఉద్యోగ భద్రత లేదని అనేక సంవత్సరాలుగా పని చేస్తున్న పంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, చట్టబద్ధమైన సౌకర్యాలు లేవని గత ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ విధానంతో తీవ్ర పని ఒత్తిడి పెంచిందని అన్నారు. గత ప్రభుత్వం అన్ని తరగతుల ఉద్యోగులకు వేతనాలు పెంచి జీవో నెంబర్ 60 ప్రకారం చెల్లింపులు జరుపుతూ కేవలం గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులను మాత్రం పక్కన పెట్టిందని, గ్రామీణ ప్రాంతాలలో పారిశుద్ధ్య పనులలో మంచినీటి సరఫరా అనేక ప్రభుత్వ కార్యక్రమాలలో ప్రజలకు సేవలు అందిస్తూ వస్తులుండే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో కూడా సిబ్బంది పనులలో వదలడం లేదని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. జీవో నెంబర్ 51 నీ సవరించి మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కారోబార్ బిల్ కలెక్టర్లకు ప్రత్యేక హోదా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ఎస్, ఈయస్ఐ గ్రాడ్యుటీ సౌకర్యాలను కల్పించాలని ఆదివారం పండుగ సెలవులు అమలు



చేయాలని ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని పంచాయతీ కార్మికులకు ఐదు లక్షల ఇన్సూరెన్స్‌ను అమలులోకి తీసుకురావాలని కోరారు. పుచ్చలపల్లి సుందరయ్య 39వవర్ధంతి సందర్భంగా వారికి జోహార్లు అర్పిస్తూ వారి ఆశయాల కనుగుణంగా కార్మిక వర్గం ముందుకు సాగాలని కార్మిక హక్కుల కోసం పోరాటానికి ముందు ఉండాలని ఐక్య ఉద్యమాల తోటి మన హక్కులు సాధించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి మాదాసి యాకోబు, జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు గోపి, మండల ప్రధాన కార్యదర్శి చిదురి రజిని బాబు, ఉపాధ్యక్షులు వడ్డే కుమారస్వామి,ఈదుల వెంకన్న, సహాయ కార్యదర్శి మంద రాము, పి మహేందర్, సిహెచ్ వెంకన్న, సోములు, బోట్ల ఎల్లమ్మ, గూడేల్లి కొమరమ్మ, బానోతు రంగమ్మ, డెక్క కనకయ్య, బానోతు సామ్య, ఒగ్గు యాకయ్య, చెదలు వెంకన్న, పసునూరి మహేందర్ పాల్గొన్నారు.

గిరిజన గురుకుల జూనియర్ కళాశాలలో ధరఖాస్తుల ఆహ్వానం

నర్సంపేట : తెలంగాణ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల జూనియర్ కళాశాల (మూడు చెక్కలపల్లి)లో 2024-25 విద్యా సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో సీట్లగానూ ధరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రాంతీయ సమన్వయాధికారి డీఎస్.వెంకన్న తెలిపారు. నర్సంపేటలోని మహబూబాబాద్ రోడ్డులోని గురుకుల కళాశాలలో చేరువారు ఈ నెల 25న వరంగల్‌లోని యాకూబ్ పురలోని బాలుర కళాశాలలో కౌన్సిలింగ్‌కు హాజరు కావాలని, 10వ తరగతి ఉత్తీర్ణులు అయిన బాలికలు తమ ఒరిజినల్ ధృవపత్రాలతో పాటు ఒక సెట్ జిరాక్స్, 4 పాస్ ఫోటోలో తీసుకొని ప్రవేశ ధరఖాస్తులను అందజేయాలని పేర్కొన్నారు. వివరాలకు 9959844741,7382706945ను సంప్రదించవచ్చని చెప్పారు.

కలెక్టరేట్‌లో ప్రజావాణి కార్యక్రమం రద్దు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టరేట్. లో సోమ వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య నేడొక ప్రకటనలో తెలిపారు.పరిపాలన పరమైన కారణాల,లోకసభ ఎన్నికలను దష్ట్యా ప్రజావాణి కార్యక్ర మాన్ని రద్దు చేస్తున్నట్లు,ఈ విషయాన్ని గమనించి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు ఈ వరంగల్ కలెక్టరేట్ కు రావద్దని ఈ సందర్భం గా కలెక్టర్ పీ ప్రావీణ్య ఒక ప్రకటనలో పేర్కొ న్నారు.

బల్దియాలో ప్రజావాణి కార్యక్రమం రద్దు

జీడబ్ల్యూఎంసీ ప్రధాన కార్యాలయంలో సోమ వారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కమిషనర్ అశ్విని తానాజీ వాకడే నేడొక ప్రకటనలో తెలిపారు.పరిపాలన పరమైన కారణాల,లోకసభ ఎన్నికలను దష్ట్యా కార్యక్ర మాన్ని రద్దు చేస్తున్నట్లు,ఈ విషయాన్ని గమ నించి నగర ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు ఈ కార్యాలయానికి రావద్దని ఈ సందర్భం గా కమిష నర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాకేష్‌రెడ్డిని గెలిపించాలి

నవతెలంగాణ -నర్సంపేట

నల్గొండ-ఖమ్మం-వరంగల్ గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల్లో బీఆర్ఎస్ బలపర్చిన అభ్యర్థి ఏనుగుల రాకేష్‌రెడ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని 11వ వార్డులో ఏనుగు రాకేష్ రెడ్డి గెలుపుకై బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. పదేండ్ల పాలనలో కేసీఆర్ చేపట్టిన అభివద్ధిని చూసి గ్రాడ్యుయేట్ ఓటర్లు శాసనమండలికి సరైన అభ్యర్థి ఎన్నుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రాకేష్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ ఎన్నికల ఇన్చార్జి గోనె యువరాజు, క్లస్టర్ బాధ్యులు బండి రమేష్, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, 3వ వార్డు అధ్యక్షులు బీరం నాగిరెడ్డి,148వ బూత్ కన్వీనర్ దేవోజు హేమంత్,2వ వార్డు అధ్యక్షులు పోతురాజు బాబు,149వ బూత్ కన్వీనర్ కమల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

నెక్కొండ : పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో యువకుడు, ప్రశ్నించే గొంతు కైనా బీఆర్ఎస్ బలపరిచిన రాకేష్‌రెడ్డిని గెలిపించుకోవాలని పార్టీ మండల అధ్యక్షులు సంగని సూరయ్య,ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్, జడ్పీటీసి సరోజ హరికిషన్ నాయక్ కోరారు. మండలంలోని వేంకటాపురం, బొల్లికొండ గ్రామాల్లో పట్టబద్రులతో వారు సమావేశమై ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి మద్దతుగా నిలిచి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. సమావేశంలో మాజీ వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, గ్రామ పార్టీ నాయకులు, పట్టభద్రు ఓటర్లు పాల్గొన్నారు. మండలంలోని పత్తిపాక, అప్పారావపేట, గుండ్రపల్లి, మడిపల్లి గ్రామాల్లో నెక్కొండ పట్టణ ఎన్నికల ఇంఛార్జ్ , నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము కోరారు. కొమ్ము రమేష్ యాదవ్, తాటిపల్లి శివకుమార్, బొల్లబోయిన వీరాస్వామి, పొడిశెట్టి సత్యం, యకుబ్, అక్కినపల్లి నవీన్, కందిక రాజు, గుదేటి దామోదర్ ,బిర్రు బిక్షపతి, చలకలపల్లి యకయ్య, బొల్ల భూపాల్, మాజీ సర్పంచ్ బొంపల్లి రాజేష్, శ్రీనివాస్, సతీష్, లింగయ్య పాపయ్య, సురేష్, కిషన్, తేజవత్ జైపాల్ పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను మెజార్టీతో గెలిపించాలి

యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సింగం ప్రశాంత్

నవతెలంగాణ-నెక్కొండ

ప్రశ్నించే గొంతుక, నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీగా అధిక మెజార్టీతో గెలిపించాలని యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ కోరారు. ఆదివారం ఆయన నెక్కొండలో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన అరాచకలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు నుంచి నిజమైన జర్నలిస్టుగా, లాక్ డౌన్ సమయంలో తనవంతు సహాయంగా తన టీంతో నిరుపేదలకు అండగా నిలిచిన తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా గెలిపించాలని కోరారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండలో రంగనాయకులస్వామి గుట్ట ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణం కోసం కోమల్ల సౌందర్య-కిషన్‌రావు వెలికట్టె వాస్తవ్యులు తమ వంతు సహాయంగా విరాళం రూ. 10,116 నగదు రూపకంగా ఆలయ కమిటీ నిర్వాహకులకు ఆదివారం అందజేశారు.

తనిష్క్ జువెలర్స్‌లో మాతృ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు తనిష్క్ జువెలర్స్ హనుమకొండలో అంబేద్కర్ స్టాచ్ సర్కిల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి అతిధులుగా ప్రముఖ స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ అనురాధ,కాస్మోటాలజి నిపుణులు డాక్టర్ రాధిక పాల్గొన్నారు. మొదటగా జ్యోతిప్రజ్వలన చేసి అనంతరం, తనిష్క్ ప్రత్యేకతలను స్టోర్ బాధ్యులు వివరించారు. స్టోర్ బాధ్యులు కస్టమర్లను సాదారంగా ఆహ్వానించారు. వేడుకల్లో భాగంగా సంయుక్తంగా కేక్ కట్ చేసారు. అనంతరం ఎంటర్టైన్మెంట్ గేమ్స్ నిర్వహించారు. అనంతరం డాక్టర్ అనురాధ మాట్లాడుతూ పిల్లలు తల్లి దగ్గరనుండే అన్ని నేర్చుకుంటారు కాబట్టి తల్లులు ఫిట్నెస్ పెంపొందించుకోవాలని సూచించారు. డాక్టర్ రాధిక మాట్లాడుతూ తల్లులు అని డీలా పడవద్దని, ఎప్పుడు గౌరవ ప్రదంగా సాంప్రదాయ దుస్తుల్లో ఉండాలనీయు, దంతావధానం రోజుకు రెండు పర్యాయాలు చేసుకోవాలని, ప్రతీ పుట్టినరోజు మాత్రం ఇతర వేడుకలతో పాటుగా హెల్త్ చెక్ అప్ చేసుకోవడం మరువద్దని అన్నారు. తనిష్క్ బాధ్యులు విజేతలకు ప్రైజెస్ అతిధిలకు జ్ఞాపికలు అందజేశారు.తనిష్క్ జువెలర్స్‌లో డైమండ్



ప్రత్యేకతలను డైమండ్ అవేర్నెస్ ప్రోగ్రాం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తనిష్క్ జ్యువెలర్స్ స్టోర్స్ స్టాప్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-శాయంపేట

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఏర్పాటు చేసిన ప్రెస్‌క్లబ్‌ను ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎస్సార్ మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కషి చేస్తానని, శాయంపేటలో ప్రెస్‌క్లబ్ నూతన భవన నిర్మాణానికి కషి చేస్తాననని హామీ ఇచ్చారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల నిర్మాణానికి కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు పాల్గొన్నారు.



అవెన్యూ ప్లాంటేషన్ అగ్నికి అహుతి

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ఆరెపల్లి గ్రామ శివారులో రోడ్డు పక్కన పడేసిన కంకి బెండ్లకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు పెట్టగా ఆ మంటల్లో ఉపాధి హామీ పథకంలో నాటిన మొక్కలు అగ్నికి ఆహుతి అయ్యాయి. గతేడాది కూడా ఇదే తరహాలో అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు కాలిపోగా, ఆదివారం అదే తరహాలో అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు అగ్నికి ఆహుతి అయ్యాయి. లక్షలాది రూపాయల నిధులతో హరితహారం కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలు అగ్నికి ఆహుతి అవుతుండడంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని ప్రజలు చర్చించుకోవడం గమనార్హం. ఇప్పటికైనా అధికారులు స్పందించి అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.



ఘనంగా ఎల్లమ్మ బోనాల పండుగ

నవతెలంగాణ-వేలేరు

మండల కేంద్రం వేలేరులో గౌడ కులస్తుల ఇలవేల్పు రేణుక ఎల్లమ్మ తల్లి బోనాల పండుగ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోచమ్మకు బోనాలు సమర్పించడంతో పండుగ ప్రారంభమైంది. సోమవారం రేణుక ఎల్లమ్మకు బోనాలు సమర్పించనున్నారు. వేలేరు గౌడ సంఘం అధ్యక్షులు బైరి కుమార్, ఉపాధ్యక్షులు దొనికల చిరంజీవిల ఆధ్వర్యంలో జరిగిన రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ ఉత్సవంలో గౌడ మహిళలు బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మండల కేంద్రంలోని గౌడ కులస్తులు, పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



ఖోఖో సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

జిల్లా అధ్యక్షుడిగా జంగా రాఘవరెడ్డి

నవతెలంగాణ- ఎన్జీవోస్ కాలనీ

ఉమ్మడి వరంగల్ జిల్లా ఖోఖో సంఘం కొత్త కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హనుమకొండలోని ఆఫీసర్స్ క్లబ్‌లో ఆదివారంఉమ్మడి వరంగల్ జిల్లా ఖో ఖో సంఘం సర్వసభ్య సమావేశం, ఎన్నికలు, జిల్లా ఖో ఖో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించగా కొత్త కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఎన్నికలకు రిటర్నింగ్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహించిన ఎండీ కరీం మాట్లాడుతూ అన్ని పోస్టులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే రావడంతో రాష్ట్ర ఖోఖో సంఘం పరిశీలకులు జిఏ విలియమ్స్, ప్రధాన కార్యదర్శి నాతి కష్ణమూర్తి, డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ పరిశీలకులు శ్రీమన్నారాయణ, జిల్లా ఒలంపిక్ సంఘం పరిశీలకులు కైలాస్ యాదవ్, డీ వై యస్ వో అనిల్ కుమార్ సమక్షంలో ఎన్నికను ఏకగ్రీవంగా తీర్మానం చేశారు అన్నారు.కొత్త కార్యవర్గంలో జిల్లా అధ్యక్షుడిగా జంగా రాఘవరెడ్డి, కార్యదర్శులుగా తోట శ్యామ్ ప్రసాద్, కోశాధికారిగా గట్టుకొప్పుల సురేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జంగా రాఘవ రెడ్డి మాట్లాడుతూ ఖో ఖో క్రీడా 15ఏండ్లుగా ఎంతో పురోగతి సాధించిందని తెలిపారు. రాబోయే కాలంలో వరంగల్ జిల్లా జట్టుతో పాటు తెలంగాణ రాష్ట్ర జట్టు జాతీయ స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచేందుకు రూ. 10లక్షలతో ఒక నెలరోజుల వ్యవధిలోనే మ్యాచ్ ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ కోకో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్ కష్ణమూర్తి విశిష్ట అతిథులుగా జిల్లా ఒలంపిక్ సంఘం అధ్యక్షులు యమ్ డీ అజీజ్‌ఖాన్ హైదరాబాద్ జిల్లా ఖో సంఘం ప్రధాన కార్యదర్శి ఏ పోచప్ప , జాతీయ స్థాయి ఖో ఖో రిఫరీ సామ రమేష్ ఉమ్మడి వరంగల్ జిల్లా ఖో సీనియర్ క్రీడాకారులు, క్రీడాకారినీలు పాల్గొన్నారు.

ఏబీ ఏపీ నూతన కార్యవర్గం నియామకం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అఖిల భారతీయ ధర్మ ప్రచార సభ, హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఏబీఏపీ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ వీరస్వామి, స్టేట్ వాలంటరీ కమాండర్ దుశెట్టి భాస్కర్, చెన్నై నుండి విచ్చేసిన, ఎలక్షన్ ఆఫీసర్ కనక రాజన్, ఎలక్షన్ అబ్జర్వర్, భూతం రాజేష్ సమక్షంలో ఎన్నిక నిర్వహించారు.

బీఆర్ఎస్ నుంచి సీపీఐ(ఎం)లో భారీ చేరికలు

సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిద్దాం

సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



బీఆర్ఎస్ పార్టీ నుండి సీపీఐ(ఎం) పార్టీలోకి ఆదివారం భారీగా చేరికలు జరిగాయి. కారు ఉపేందర్, బొట్ల కుమారస్వామి, రామంచ సారంగ పాణితో పాటు న్యూ శాయంపేటలోని జ్యోతిబసు నగర్, పెద్దమ్మ గడ్డలోని జ్యోతిబస్‌నగర్ కాలనీకి చెందిన 200కుటుంబాలు చేరారు. వీరందరికీ సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శం రావు పార్టీలో చేరిక వారికి కండువా కప్పి ఆహ్వానించారు. హన్మకొండ రాంనగర్‌లోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి అధ్యక్షతన నిర్వహించిన పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా చేరికల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జి నాగయ్య, పోతినేని సుదర్శన్ రావులు మాట్లాడుతూ

దక్షిణ భారతదేశ కమ్యూ నిస్టు ఉద్యమ నిర్మాతల్లో ఒకరైన సుంద రయ్య జీవితం మొత్తం పేదలు, కష్టజీవుల కోసమే త్యాగం చేశారని, మహానేత వర్ధంతి సందర్భంగా పార్టీలోకి చేరడం అభినంద నీయ మన్నారు. సుందరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు చేపట్టి కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ కషి చేయాలని పిలుపు నిచ్చారు. పేదల సమస్యలు పరిష్క రించేందుకు సీపీఐ(ఎం) పోరా టాలు నిర్వహి స్తుందని, ఏ పార్టీ కూడా పేదలకు ఇంటి స్థలం ఇచ్చిన పాపాన పోలేదని అన్నారు. భవి ష్యత్తులో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని వారు పిలుపునిచ్చారు. సుర్జీత్ నగర్, జ్యోతిబస్ నగర్‌ల నుండి పార్టీలో చేరిన వారిలో ఇనుముల వనమాల, గజవెల్లి మొగిలి, దార్న ప్రభాకర్, లక్ష్మణ్ ,శ్రీనివాస్ ,డి వెంకన్న ,జేజలు, మయూరి, కేతమ్మ, కే రజిత, యాకయ్య, కన్నూరి శ్రీనివాస్ ,కళ ,విమల, సురేందర్ ,శ్రీనివాస్, వేల్పుల బిక్షపతితో పాటు 200 మంది ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపల్లి వాసుదేవరెడ్డి, ఎం చుక్కయ్య, టి ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, జి రాములు, మంద సంపత్, దీప తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య జీవితం నేటి సమాజానికి ఆదర్శం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం చుక్కయ్య

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా కాజీపేట 62, 63 డివిజన్ల కార్పొరేటర్లు జక్కుల రవీందర్‌యాదవ్, విజయశ్రీ రజాలి ఘనంగా నివాళులు అర్పించారు. కాజీపేట చౌరస్తాలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు ఓరుగంటి సాంబయ్య అధ్యక్షతన సుందరయ్య వర్ధంతి సభ నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా కార్పొరేటర్లు రవీందర్‌యాదవ్, విజయశ్రీ రజాలీ హాజరై సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం చుక్కయ్య మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి సమాజానికి ఆదర్శమని అన్నారు. కుల, వర్గ విభేదాలు లేని సమాజం కోసం కషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. ఈ సభలో జంపాల రమేష్, సంటి రవి, ఎండీ అలీ, ఇందిరా, గడ్డం అశోక్,, మస్తాన్, మదన్ చారి, అఖిలేష్ పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో రక్తదానం



పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి మంద సంపత్ ఆధ్వర్యంలో జీవన్ బ్లడ్ బ్యాంకులో రక్తదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, కె వి పేస్ జిల్లా ఉపాధ్యక్షులు ధూడపాక రాజేందర్, కొడపాక సదయ్య, గుర్రం రాజు, పొట్లపల్లి రాజు, రేణిగుంట్ల ప్రతాప్, శ్రీను పాల్గొన్నారు.

నేరేడుపల్లి, కాట్రపల్లి రేషన్ షాపులు సీజ్

డీలర్ శంకర్‌కు రూ.లక్షా82వేల జరిమానా

కొప్పుల రేషన్ డీలర్‌కు ఇన్చార్జి బాధ్యతలు అప్పగింత

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని నేరేడుపల్లి, కాట్రపల్లి గ్రామాల్లోని రేషన్ షాపులపై ఆదివారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించి రెండు షాపులను సీజ్ చేశారు. బియ్యం నిల్వల్లో తేడాలు రావడంతో రెండు రేషాపుల్లో నిల్వలపై సివిల్ సప్లయ్ అధికారులకు సమాచారం ఇవ్వగా 46 క్వింటాళ్ల 91కిలోల బియ్యంపై కిలోకు 39రూపాయల చొప్పున జరిమానా విధించినట్లు సివిల్ సప్లై టీడీ సత్యనారాయణ తెలిపారు. కాట్రపల్లి రేషన్ డీలర్ వాంకుడోత్ శంకర్, నేరేడుపల్లె డీలర్ షాపుకు ఇన్చార్జిగా పని చేస్తున్నారు.ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రెండు రేషన్ షాప్‌లపై ఆకస్మిక దాడులు నిర్వహించగా కాట్రపల్లిలో 29.91క్వింటాళ్ల బియ్యం తక్కువ రాగా, నేరేడుపల్లెలో 17 క్వింటాళ్ల బియ్యం నిల్వ ఎక్కువగా వచ్చింది. సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందించగా



సివిల్ సప్లై డీటీ సత్యనారాయణరావు సందర్శించి ఏఆర్ఐ హుస్సేన్ సమక్షంలో రెండు రేషన్ షాపులను సీజ్ చేసి కొప్పుల డీలర్ సామల మల్లయ్యకు తాత్కాలిక ఇన్చార్జి డీలర్‌గా బాధ్యతలు అప్పగించారు. రేషన్ డీలర్ శంకర్‌కు రూ.లక్షా82,949 జరిమానా విధించినట్లు తెలిపారు.

కేయూ హాస్టళ్లలో నూతన డైరెక్టర్ సందర్శన

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కాకతీయ యూనివర్సిటీ పరిధిలోని అన్ని హాస్టళ్లను నూతనంగా డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన కేయూ డీన్ ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ ఆచార్య గాదె సమ్మయ్య ఆదివారం సందర్శించారు. ముందుగా కాకతీయ యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల హాస్టల్‌ను సందర్శించి, భోజన సౌకర్యం హాస్టల్ సౌకర్యాలను పర్యవేక్షించారు. అనంతరం కామన్ మెస్‌ను సందర్శించి విద్యార్థులతో కలిసి బ్రేక్ ఫాస్ట్ చేస్తూ హాస్టల్ వసతులను, భోజన నాణ్యతను గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సరఫరా చేసేవారికి, మెస్ మెస్ కమిటీ మెంబర్లు, కేర్ టేకర్లకు సూచనలు చేశారు. తర్వాత ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ సమీపంలో ఉన్న లా హాస్టల్‌ను సందర్శించి విద్యార్థులతో హాస్టల్‌లోని వసతులు, భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. దీంతో విద్యార్థులు గాదె సమ్మయ్యకు వేసవి సెలవు దినాలను పరిగణించకుండా హాస్టల్ వసతిని కొనసాగించాలని



విన్నవించారు. పద్మాక్షి లేడీస్ హాస్టల్‌ను తనిఖీలో డాక్టర్ రాధిక, జాయింట్ డైరెక్టర్ సమ్మయ్య సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. వారితో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి భోజన నాణ్యతను పరిశీలించారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు బుద్ధి చెప్పాలి

బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులు తగిన బుద్ధి చెప్తారని, ముచ్చటగా మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందని బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన నిర్వహించిన 'మీట్ ద ప్రెస్'లో వరంగల్-నల్గొండ-ఖమ్మం పట్టభద్రుల బీజేపీ ఎంఎల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోడీ ఉద్యోగాలు ఇస్తామని చెప్పలేదని, ఉపాధి కల్పిస్తామని చెప్పా రని అన్నారు. నేషనల్ హైవేలు తీసుకొచ్చారని, కేంద్రం నుండి వరంగల్‌కు స్మార్ట్ సిటీ కింద వేలకోట్ల రూపాయలు తీసుకువచ్చినట్టు తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం పేదలకు ఇండ్ల నిర్మించేందుకు ముందుకు వస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం అడ్డుకుందని విమర్శించారు. కోవిడ్



సమయంలో ప్రతి ఒక్కరికి వ్యాక్సిన్ అందించిన ఘనత మోడీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. కార్యకర్తలే నా బలం, బలగం అన్నారు. వాళ్లే తనను అధిక మెజార్టీతో గెలిపిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ప్రెస్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్, కోశాధికారి బోళ్ల అమర్, జర్నలిస్టు సంఘాల నాయకులు గడ్డం రాజురెడ్డి, వివిధ పత్రికలు, ఛానళ్ల ప్రతినిధులు పాల్గొన్నారు.



సైడ్ కాలువలు లేక నిలిచిన వరద నీరు

జారిపడుతున్న పిల్లలు, వృద్ధులు

నవతెలంగాణ-శాయంపేట

శాయంపేట గ్రామంలోని మాటేటి మణెమ్మ వీధిలో సైడ్ కాల్వల నిర్మాణం లేకపోవడంతో వరద నీరు చేరి రోడ్డు బురదమయంగా మారిపోయింది. దీంతో శాయంపేటకు చెందిన కొమురాజు కొమరమ్మ రోజు మాదిరిగానే ఆదివారం పాలు అమ్ముకొని తిరిగి వస్తుండగా బురదనీటిలో కాలు జారి పడిపోయింది. దీంతో తలకు గాయమైంది. స్థానికులు ఆమెకు ప్రాథమిక చికిత్స చేయించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు బాసాని లక్ష్మి, ఆకోజు సౌందర్య, కందగట్ల సునీత, మణెమ్మ, చంద్రకళ, రాజమణి మాట్లాడుతూ శాయంపేట నుండి ఆత్మకూరు వెళ్లే రోడ్డు విస్తరణ పనులు చేపట్టి సైడ్ కాలువ నిర్మాణం చేపట్టకపోవడంతో ఇటీవల కురిసిన వర్షాలకు సిసి రోడ్డు పై నుండి వచ్చే నీరు, సమీపంలోని గుట్ట నుండి వచ్చే జాలవారు నీరు తమ గల్లీలోకి వచ్చి చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సైడ్ కాలువలు నిర్మాణం లేకపోవడంతో చిన్నపాటి వర్షాలకే తమ వీధి చిన్నపాటి చెరువును తలపిస్తుందని, వర్షాకాలంలో తమ పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. వరద నీటిలో ఇప్పటికే వద్దులు, చిన్నపిల్లలు జారిపడి గాయాల పాలైనట్లు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సైడ్ కాలువ నిర్మాణం చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని వారు కోరారు.

బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీంకు దరఖాస్తుల ఆహ్వానం

నవతెలంగాణ-సుబేదారి

బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీంలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు హన్మకొండషెడ్యూల్డ్ కులాల అభివద్ధి శాఖ అధికారి నిర్మల తెలిపారు. 2024-25 సంవత్సరానికిను బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ స్కీం పథకం కింద 1 తరగతి, 5వ తరగతిలో ప్రవేశం కల్పించేందుకు జిల్లాకు 1వ తరగతికి (87) సీట్లు ,5వ తరగతికి (88) సీట్లు కేటాయించబడినవని తెలిపారు.షెడ్యూల్డు కులమునకు చెందిన విద్యార్థులు ఈ నెల 18నుంచి జూన్ 7వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కుటుంబంలో ఒకరు మాత్రమే ఈ పథకము కింద అర్హులని, తల్లిదండ్రుల వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి రూ.లక్షా50వేలు, పట్టణ వాసులకు రూ.2లక్షలకు మించరాదని పేర్కొన్నారు. ఈ స్కీంలో అనాథ బాలబాలికలకు 20శాతం, జోగిని బాలబాలికలకు 15శాతం వెట్టిచాకిరి బాలబాలికలకు 15శాతం, వ్యవసాయ కార్మికుల పిల్లలకు 50శాతం సీట్లు కేటాయించబడునని తెలిపారు. దరఖాస్తులను సంబంధిత సహాయ సాంఘిక సంక్షేమాధికారికి జూన్7న సాయంత్రం 4 గంటలలోపు సమర్పించాలని సూచించారు.

నేటి నుంచి నూతన భవనంలో కార్యకలాపాలు

దామెర : మండల తహసీల్దార్ కార్యాలయ నూతన భవనంలో నేటి నుంచి కర్యకలాపాలు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ జ్యోతివరలక్ష్మిదేవి తెలిపారు. దామెర మండలంగా ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వ ఆసుపత్రిలోని ఒక క్వార్టర్లో పరిపాలనను అందించారు. పది గదులతో నిర్మించిన నూతనంగా నిర్మించిన భవనంలో అన్ని సౌకర్యాలతో కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో వృద్ధుడి మృతి

హసన్‌పర్తి : మండల కేంద్రంలో ఆదివారం ఓ వృద్ధుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటన పలువురిని విస్మయానికి గురి చేసింది. వృద్ధుడిని హత్య చేశారని కూతురు ఫిర్యాదు చేయగా కోడలు మాత్రం గొడవ జరిగింది వాస్తవమేనని ప్రమాదవశాత్తు మరణిస్తే ఉద్దేశ పూర్వకంగానే హత్య చేశారని తమపై తప్పుడు కేసు పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తోంది. మృతుని కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌స్పెక్టర్ జవ్వాజి సురేష్ తెలిపారు.

జీలుగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి

కమలాపూర్ : మండల రైతులు జీలుగ విత్తనాలను సద్వినియోగం చేసుకొని భూసారాన్ని పెంచుకోవాలని మండల వ్యవసాయ అధికారి లక్ష్మారెడ్డి రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన రైతులనుద్దేశించి మాట్లాడుతూ రైతులు వరి పొలంలో ఇతర దుక్కుల్లో పాటు కోసం జీలుగ, పచ్చిరొట్టె విత్తనాలను వేసుకుంటే రైతులకు మేలు జరుగుతుందన్నారు. అవసరమైన రైతులు కమలాపూర్ వ్యవసాయ సహకార కేంద్రంలో అందుబాటులో ఉన్న జీలుగ విత్తనాలను 30కిలోల బస్తాకు హమాలీతో కలిపి రూ.1125 చెల్లించి పొందగలరని తెలిపారు. రైతులు సంబంధిత పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ జిరాక్స్ కాపీలతో వెంటతీసుకొని వచ్చి కేంద్రంలో అందజేయాలని సూచించారు.

IN THE COURT OF HON'BLE 1st ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA
I.A. NO. 113 OF 2022
IN O.S. NO. 591 OF 2022

Between:
Imperial Granites Private Limited Company, Registered Central Office at Chennai And another
...Petitioners/Plaintiffs
AND
Ayyala Ram Reddy and others
...Respondents/Defendants

NOTICE

To:
Pentaparthy Pradeep, S/o Divakar reddy, Aged 43 years, Occ: Private Employee, R/o H.No.2-2-417, Naimnagar, Hanamkonda City and District **(Respondent/Defendant No.2)**
Take notice that the petitioners/ plaintiffs herein filed the above I.A and suit for grant of permanent injunction and other reliefs, against all the respondents/defendants. Earlier notices sent to you was not served on you and returned as un-served, so the above I.A. and suit is posted to 07-06-2024 for your appearance. So be present either personally or through an advocate on the above date before the above Hon'ble Court, at 10.30 AM, failing which the matter will be determined in your absence by way of ex-parte.

(BY ORDER OF THE COURT)
K. NARSIMHA RAO, B.A., LL.M., I.R.P.M.,
K. INDIRA.N. RAO, M.A., LL.M.,
ADVOCATES,
SUBEDARI, HANAMKONDA.
Cell : 9849138909

IN THE COURT OF HON'BLE 1st ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT HANAMKONDA
I.A. NO. 47 OF 2022
IN O.S. No. 247 of 2022

Between:
Imperial Granites Private Limited Company, Registered Central Office at Chennai And another
...Petitioners/Plaintiffs
AND
Ayyala Sarojana and others
...Respondents/Defendants

NOTICE

To:
Bojja Sammaiah Yadav, S/o Shivaiah, Aged 48 years, Occ: Agriculture, R/o H.No.2-3,Mallikudurla Village, Dharma sagar Mandal, Hanamkonda District **(Respondent/Defendant No.2)**
Take notice that the petitioners/ plaintiffs herein filed the above I.A and suit for grant of permanent injunction and other reliefs, against all the respondents/defendants. Earlier notices sent to you were not served on you and returned as un-served, so the above I.A. and suit is posted to 14-06-2024 for your appearance. So be present either personally or through an advocate on the above date before the above Hon'ble Court, at 10.30 AM., failing which the matter will be determined in your absence by way of ex-parte.

(BY ORDER OF THE COURT)
K. NARSIMHA RAO, B.A., LL.M., I.R.P.M.,
K. INDIRA.N. RAO, M.A., LL.M.,
ADVOCATES,
SUBEDARI, HANAMKONDA.
Cell : 9849138909

పేరిణి నృత్య ప్రదర్శనలో ప్రతిభ చూపిన దీక్షిత

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని బండనాగారం గ్రామానికి చెందిన ఇజ్జగిరి రమేష్, మంజుల దంపతుల కూతురు ఇజ్జగిరి దీక్షిత (14) బచ్చన్నపేట మండల కేంద్రంలో గల శ్రీ రామకృష్ణ విద్యాలయంలో 8వ తరగతి చదువుతోంది. దీక్షితకు నృత్యం అంటే ఇష్టం. ఆ ఇష్టాన్ని గుర్తించిన తల్లిదండ్రులు తనని జనగామలో గల పేరిణి నృత్య గురువు సంతోష్ దగ్గర శిక్షణ ఇప్పించారు. పాఠశాల వేడుకలలో చాలాసార్లు నృత్యాన్ని ప్రదర్శించిన దీక్షిత శనివారం ఉప్పల్‌లో గల శిల్ప కళా వేదికలో శ్రీ చంద్రకళ నిలయం వారి సారథ్యంలో ఏర్పాటు చేసిన నృత్యాంజలి అనే ప్రదర్శనలో పాల్గొని తన నృత్య ప్రతిభా ప్రదర్శనచేసి అందరి మన్ననలు పొంది బహుమతి గెలుపొందారు. తల్లిదండ్రులు పిల్లలను కేవలం చదువులకే కాకుండా వారికి ఇష్టమైన కలల పట్ల కూడా సానుకూలంగా స్పందించి ప్రోత్సాహం అందిస్తే ప్రతిభ కనబరిచి మంచి పేరు సంపాదిస్తారని దీక్షిత లాంటి బాలికలు నిరూపిస్తున్నారు. దీక్షిత తన తల్లిదండ్రులకు, గురువుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ నేతలు

నవతెలంగాణ-లింగాలగణపురం



మండలంలోని నాగారం గ్రామానికి చెందిన కౌడ ఆంజనేయులు కుమార్తె నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి జనగామ జిల్లా కాంగ్రెస్ నాయకులు పోరెడ్డి మల్లారెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు కొల్లూరి శివ కుమార్, మేటికే తిరుపతయ్య, దండు ఉపేందర్, యూత్ అధ్యక్షులు దండు చందు, మాజీ ఎంపీటీసీ తాటిపాముల రమేష్, బీమా రాజు తదితరులు పాల్గొన్నారు.



మోసం చేసే నాయకులకు బుద్ధి చెప్పాలి

- బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
- బీఆర్ఎస్‌ను ఓడించడంలో టీచర్లదే కీలకపాత్ర : ఎమ్మెల్యే

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

అబద్ధాల నిచ్చెనతో అధికారంలోకి రావాలని చూస్తున్న దుర్మార్గులు నయవంచకులు, మరొక్కసారి అధికారంలోకి వస్తే తెలంగాణ మోసపోతోందని, దేవుళ్ళ మీద ఒట్టేసే నాయకులకు బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఏనుగుల రాకేష్ రెడ్డి గెలుపు లక్ష్యంగా స్టేషన్‌ఘనపూర్ నియోజక వర్గ సన్నాహక సమావేశం మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా బీఆర్ఎస్ నేత నాగర్ కర్నూల్ ఎంపీ అభ్యర్థి, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకున్నా, ప్రజలు ప్రస్తుతం మాకే మళ్ళీ పఠం కట్టారని, అధికార పీఠం మీద కూర్చున్న సీఎం రేవంత్ రెడ్డి అంటారని అలాంటి ఛాన్స్ ఇయ్యద్దని సూచించారు. గోల్కొండ సామ్రాజ్యం ఏలిన సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తితో పార్లమెంట్ ఎన్నికల్లో ఏవిధంగా కష్టపడిన తీరుగా, బీఆర్ఎస్ బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని పట్టభద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

బీఆర్ఎస్‌ను ఓడించడంలో టీచర్లదే కీలకపాత్ర : ఎమ్మెల్యే

పట్టపద్రుల, నిరుద్యోగుల, ఉద్యోగుల ఆకాంక్ష కోసం ఎన్నో మార్లు ప్రస్తావించానని, ఏడున్నర లక్షలు ఉద్యోగులుంటే, ఏ రాష్ట్రంలో చేయని విధంగా పీఆర్సీ అందించచామని, ఉద్యోగులు కాస్తంత వ్యతిరేకతతో ఉన్నారని, జీతాలలో కొద్ది జాప్యం జరిగినప్పటికీ కోపం తెచ్చుకున్నప్పటికీ ఇంక్రిమెంట్, 43శాతం, రెండోసారి 30శాతం పీఆర్సీ అందించిన ప్రభుత్వ టీచర్లు బీఆర్ఎస్‌ను ఓడించడంలో కీలక పాత్ర ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎడవెళ్లి క్రిష్టారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, ఎంపి అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ సుధీర్ కుమార్, కుడా మాజీ చైర్మన్ యాదవరెడ్డి, గుండ్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, జెడ్పీటీసీ సరిత, మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్, మాజీ సర్పంచ్ సురేష్ కుమార్, ఎఎంసి మాజీ వైస్ చైర్మన్ మాలోత్ రమేష్ నాయక్, రాజ్ కుమార్, పార్టీ శ్రేణులు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.



తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-కొడకండ్ల

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ అన్నారు. ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొడకండ్ల మండలంలో 1315 పట్టభద్రుల ఓట్లు ఉన్నాయని, పట్టభద్రులను ఏకం చేసి కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను పట్టభద్రులు వివరిస్తూ తీన్మార్ మల్లన్న గెలిపిస్తే అసెంబ్లీలో నిరుద్యోగ సమస్య పై పోరాటం చేసి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సురేష్ నాయక్, పట్టణాధ్యక్షుడు రవీందర్, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ నాయకుల పరామర్శ

నవతెలంగాణ-లింగాలగణపురం

మండలంలోని వడిచెర్ల గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జోగు ఎల్లయ్య సతీమణి అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందింది. ఆదివారం వారి మృతదేహానికి కాంగ్రెస్ మండలాధ్యక్షులు కొల్లూరి నరసింహులు, గ్రామాధ్యక్షులు కోతి రాములు, మాజీ ఉప సర్పంచ్ చిటుకుల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఈటెల రాజేందర్‌ను కలిసిన నిడిగొండ నరేష్ కుమార్

నవతెలంగాణ-బచ్చన్నపేట



వాస్విక్ ఫౌండేషన్ చైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ ఈటెల రాజేందర్ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థిగా మేడ్చల్ మల్కాజిగిరి స్థానం నుంచి గెలువబోతున్నారని ఆకాంక్షిస్తూ ముందుగానే శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ప్రత్యేకంగా నా పార్లమెంట్ స్థానంలో ఓటరు అవగాహన సదస్సులు, ఓటు నమోదు కార్యక్రమాలు చేపట్టి ఓటింగ్ శాతాన్ని పెంచడానికి ఎంతగానో కృషి చేశారని అభినందించారు. గతంలో కరోనా సమయంలో నేను మంత్రిగా ఉన్నప్పుడు నాతోకలిసి అనేక సేవా కార్యక్రమాలు చేశారని గుర్తుచేశారు. భవిష్యత్తులో కూడా మీరు చేసే కార్యక్రమాలకు నా పూర్తి సహకారం ఉంటుందని ఆయన తెలిపారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని నాంచారి మడూర్ శివారు రెడ్డి గార్డెన్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. 2003-04 బ్యాచ్ సాహితీ స్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని ఉపాధ్యాయుడు సురేందర్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగార్జున, ఏకాంబరం, వెంకటేశ్వర్లు, రాజేశ్వరితో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



ఘనంగా కామ్రేడ్ సుందరయ్య వర్ధంతి వేడుకలు















నవతెలంగాణ-జఫర్‌గడ్

కమ్యూనిస్టు మహానేత పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య కొనియాడారు. ప్రజానాయకుడు, కష్టజీవుల పెన్నిధి, దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ నిర్మాతలు ఒక్కరైనా పుచ్చలపల్లి సుందరయ్య 39 వర్ధంతి జఫర్‌గడ్ మండల కేంద్రంలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు. రెడ్డి సామాజిక వర్గంలో పుట్టి దొరల పెత్తనాన్ని వ్యతిరేకించి, వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాటం చేసిన మహానేత సుందరయ్య అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం పెట్టి కూలి రేట్ల పెంపు కోసం పోరాటం చేసిన గొప్ప పోరాటయోధుడు. రానున్న కాలంలో కార్మికుల వ్యవసాయ కార్మికుల పేదప్రజల సమస్యలపై పోరాటం చేయడమే సుందరయ్యకు ఇచ్చే ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కాట సుధాకర్, నల్లతీగల శ్రీను, తాటికాయల రేణుక, కాట శ్రీనివాస్, కాటబుచ్చన్న, బొడ్డు సమ్మయ్య ,పవన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : మండలంలోని నెల్లుట్ల, పటేల్ గూడెం గ్రామాల మధ్య కాచం కృష్ణమూర్తి నగర్ గుడిసె వాసులతో జనగామ జిల్లా సీపీఎం కార్యవర్గ సభ్యుడు సింగారం రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సుందరయ్య కృషిని త్యాగాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కాచం కిష్టమూర్తి, కదారి శ్రీనివాస్, నీల రమేష్, గుగ్గిళ్ళ సుధాకర్, నల్ల కుమార్, పాలమాకుల రవి, కోరుకొప్పుల యాకన్న పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అన్నారు. ఆదివారం పాలకుర్తి మండలంలోని గూడూరు గ్రామంలో సుందరయ్య 39వ వర్ధంతిని పురస్కరించుకొని సీపీఎం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత వర్గంలో పుట్టిన అట్టడుగు వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేశారన్నారు. పార్లమెంటులో ప్రతిపక్ష నేతగా అతి సాధారణంగా సైకిల్‌పై పార్లమెంటుకు వెళ్లిననేత అని అన్నారు. పార్లమెంటులో మొదటి ప్రతిపక్ష నేతగా ఉండి దేశంలో భూ, నదీజలాల సమస్య, ప్రభుత్వ రంగాల అభివృద్ధి లాంటి అనేక సమస్యలపై పార్లమెంటులో చర్చించి వాటి అమలు కోసం ఉద్యమాన్ని నిర్మించి అమలు చేసే దాంట్లో కీలకపాత్ర పోషించారు. దేశానికి ఆదర్శ నేతగా ఉత్తమ పార్లమెంటురియన్‌గా కీలక పాత్ర నిర్వహించారన్నారు. నేటి యువత సుందరయ్యను ఆదర్శంగా తీసుకొని పోరాటాలు నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు సోమ సత్యం, గూడూరు గ్రామ శాఖ కార్యదర్శి బెల్లి సంపత్, పనికిరా భాస్కర్, మామిడాల సోమన్న, పనికెర రాజు, నాయని మల్లేష్, చెరిపెల్లి కొమురయ్య, గడ్డి మల్లేష్, గడ్డి శ్రీను, భాష బోయిన కుమార్, లింగయ్య, మైబమ్మ తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : సుందరయ్య జీవితం ఆదర్శనీయమని సీపీఎం మండల కాదు కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ అన్నారు.ఆదివారం బచ్చన్నపేటలోని సీపీఎం కార్యాలయంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి సీపీఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో సుందరయ్య అగ్రభాగాన నిలిచారని అన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టిన సుందరయ్య తన వాటాగా వచ్చిన వందలాది ఎకరాల వ్యవసాయ భూమిని పేద ప్రజలకు మంచి ఇచ్చిన ఘనత సుందరయ్యకే దక్కిందని, అలాగే శాసనసభ్యులు, రాజ్యసభ సభ్యుడిగా పనిచేసి ఏలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా నిడారంబర జీవితాన్ని గడిపారని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య, రావుల రవీందర్ రెడ్డి, తాడూరు వెంకటమ్మ, పొన్నల రాజవ్వ, రాములు, రాజు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య స్ఫూర్తితో ఇండ్ల స్థలాలను సాధించుకోవాలి : సీపీఎం నాయకులు పర్వతం నర్సింలు

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో పేదలు ఇళ్ల స్థలాలు సాధించుకోవాలని సీపీఎం మండల నాయకులు పర్వతం నరసింహులు అన్నారు. ఆదివారం సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకొని భూసాధన కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య ఫోటోకు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పర్వతం నరసింహులు మాట్లాడుతూ సుందరయ్య చేసినటువంటి సేవలను కొనియాడారు. ఆయన కోరుకున్న సమసమాజ స్థాపన దిశగా అందరూ నడవాలని ఆయన స్ఫూర్తితో బచ్చన్నపేట మండలంలో ఇళ్ల స్థలాలు సాధించుకోవాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భాగ్య, లక్ష్మి, గాయత్రి, ఎల్లమ్మ, కృష్ణవేణి, లక్ష్మి, జ్యోతి, జాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జనగామ : దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు పార్టీ నిర్మాత పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శనీయమని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ అన్నారు. ఆదివారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఆయామండల కేంద్రాలలో ఘనంగా జెండా ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం ఆధ్వర్యంలో సుందరయ్య చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనగామ పట్టణంలో వివిధ వార్డులలో సాయినగర్, బాణాపురం, ఏసి రెడ్డినగర్, గిర్ని గడ్డ, అంబేద్కర్ నగర్ తదితర ప్రాంతాలలో పార్టీ జెండాను ఎగురవేసి సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, సీపీఎం జనగాం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పాల్గొని మాట్లాడారు. సుందరయ్య నిడారంబ జీవితం ఎంతో మందికి ఆదర్శమైందన్నారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో సుందరయ్య అగ్ర భాగాన నిలిచారన్నారు.ప్రజాసమస్యల కోసం పని చేయాలనే తపనతో ప్రజల ఇజం అనే నా ఎజెండా అనేటువంటి పద్ధతిలో ఆయన ప్రజల కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడు సుందరయ్య అని కొనియాడారు. తెలంగాణ ప్రాంతంలో జరిగిన వీరతెలంగాణ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొని నాయకత్వం వహించారన్నారు. ఈ ప్రాంత ప్రజలను దొరలు, భూస్వాములు, రజాకార్ల దోపిడి నుండి తెలంగాణ ప్రాంతాన్ని విముక్తి చేశారని అన్నారు. 1934లో తన సొంత గ్రామమైన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అలాగానపాడు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించి వ్యవసాయ కూలీల హక్కుల కోసం అలుపెరుగని పోరాటాలు నిర్వహించారని గుర్తు చేశారు. సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యదర్శిగా పని చేసి పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. బిజెపి ప్రభుత్వం ధరలు పెంచి యువతకు ఉద్యోగాలు లేక సతమవుతమవుతున్న పట్టించుకోవడం లేదన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మాటలు చెప్పి దాటవేసిన బిజెపి ప్రభుత్వం దేవుని పేరుతో మతోన్మాదంతో ప్రజలను మత్తులో ముంచేస్తున్నారని విమర్శించారు. పుచ్చలపల్లి సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రజాపోరాటలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, సుంచు విజేందర్,పట్టణ కమిటీ సభ్యులు మంగ వీరయ్య,పందిళ్ళ కళ్యాణి, రఘునాథ్ పల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేందర్, శాఖా కార్యదర్శులు గుండె మల్లేష్, రాగల్ల అంజయ్య, గాడి సుభాషిని, బూడిది అంజమ్మ, మెట్ట లక్ష్మి, కొండ వరలక్ష్మి, పసిలాది ఎల్లమ్మ, ఎర్ర రజిత, మేడ ఆనందం, యాకస్వామి, సోమనాథ్, కంతి అంజయ్య, చీర శీను, రాములు, కొమ్మ గళ్ళ మనీ, పగిడిపల్లి బాలమణి, కవిత, రాజు తదితరులు పాల్గొన్నారు.

చల.. చల్లగా..!

- భానుడు భగభగ నుంచి ఉపశమనం
- ఈ నెల మొదటి వారం నుంచి అడపాదడపా వానలు
- రోహిణి కార్తె గడిస్తే ఎండల గండం దాటినట్లే



నవతెలంగాణ-తొర్రూరు

నడివేసవిలో భానుడు ముఖం చాటేయ్యగా... వర్షాలు దంచి కొడుతున్నాయి. దీంతో మండిపోయే ఎండల స్థానంలో వాతావరణం చల్లగా మారడంతో ప్రజలు సేదతీరుతున్నారు. ఏప్రిల్‌తో పాటు మే మొదటి వారంలో ఎండల దాటికి ప్రజలు అల్లాడిపోయారు. అయితే ప్రస్తుతం ద్రోణి కారణంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వర్షాకాలం వచ్చిందా అన్న రీతిలో వాతావరణం నెలకొంది. అయితే రోహిణి కార్తె మొదలైతే మళ్లీ ఎండలు విజృంభిస్తాయని చెబుతున్న... జూన్ మొదటి వారంలోనే నైరుతి రుతుపవనాలు ప్రవేశించే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటనతో ఈసారి ఎండల బాధ తప్పినట్లేనని ప్రజలు భావిస్తున్నారు. ఈ ఏడాది మార్చి నుండే ఎండలు విపరీతంగా పెరిగాయి. ఇక ఏప్రిల్‌లో ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరాయి. ఈనెల అత్యంత ఉష్ణమయంగా మారింది. ఉక్క పోత, విపరీతమైన ఎండతో ప్రజలు ఇళ్లలో కూడా ఉండలేని పరిస్థితి నెలకొంది. ఉదయం 10 గంటల నుండి భానుడు తన ప్రతాపం చూపించడంతో జనం ఉక్కిరి బిక్కిరి అయ్యారు. వేసవితాపంతో పిల్లలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోగా, పలువురు వడదెబ్బ బారిన పడ్డారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఏప్రిల్ మొత్తం ఇదే పరిస్థితి ఉండగా ఈ నెల మొదటి వారం వరకు అలాగే కొనసాగింది.

ద్రోణి ప్రభావంతో...

ఉపరితల ద్రోణి కారణంగా గత నాలుగైదు రోజులుగా జిల్లాలోని ఏదో ఒక ప్రాంతంలో వర్షాలు వరుసగా కురుస్తున్నాయి. సహజంగా వేసవిలో ఒకటి, రెండు రోజుల తర్వాత ఎండలు విపరీతంగా ఉంటాయి. కానీ ఈ సారి ప్రతిరోజు వర్షం కురుస్తుండటం, లేదామబ్బులు పట్టడంతో వాతావరణం చల్లగా మారుతుంది. నడి వేసవిలో ఈ వాతావరణం ప్రజలకు ఆహ్లాదాన్ని కలిగిస్తుండగా వేసవి సెలవుల్లో చిన్నారులు ఆటపాటలతో హాయిగా గడుపుతున్నారు. శుక్ర, శనివారాల్లో పలు ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షం కురవడంతో పాటు ఆకాశం పూర్తిగా మేఘావృతమైంది. అకాల వర్షంతో వాతావరణం చల్లబడి ప్రజలు ఉత్సాహంగా ఉన్న... రైతన్నలు మాత్రం ఇబ్బందులు పడుతున్నారు. తొర్రూరు డివిజన్లోని కొన్ని ప్రాంతాలలో వర్షాలకు ధాన్యం తడిసి ముద్దకాగా.. ఈదురు గాలులు వడగళ్ల వానల ప్రభావంతో పూతకు వచ్చిన వరికే కాక మామిడి, బొప్పాయి వంటి ఉద్యానవన పంటలకు నష్టం వాటిల్లింది.

మారిన వాతావరణం...

విపరీతమైన ఎండల నుంచి ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు చోటు చేసుకున్నాయి. ఈ నెల ఐదు నుంచి వర్షాలు ప్రారంభమయ్యాయి. అడపాదడప ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వానలు కురుస్తుండడంతో ఎండలు తగ్గాయి. గత నెలలో 46 డిగ్రీల వరకు ఉన్న ఉష్ణోగ్రతలు ఇప్పుడు 36 నుంచి 39 డిగ్రీల వరకు నమోదు అవుతున్నాయి. వర్షాలు కురియని సమయంలో కూడా ఎండ వేడి అంతగా లేకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకుంటున్నారు. ఈ వేసవి ఎలా గడుస్తుందోనని భయపడిన వారిని వరుణుడు కరుణించినట్లైంది.

మళ్లీ ఎండలేనా..?

ప్రస్తుతం వర్షాలు కురుస్తుండగా ఇంకా వేసవికాలం మాత్రం ముగియలేదు. ఈ కారణంగా మళ్లీ ఎండలు దంచి కొడతాయని భావన వ్యక్తం అవుతుంది. త్వరలో మొదలుకానున్న రోహిణి కార్తెల్లో ఎండలు విపరీతంగా ఉంటాయని చెబుతున్నారు. మరో రెండు నుంచి నాలుగు రోజుల పాటు వాతావరణం చల్లగా ఉండే అవకాశం ఉన్న ఆ తర్వాత ఎండలు మొదలవుతాయని భావిస్తున్నారు. ఇక జూన్ మొదటి వారంలో నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తుంది.

జానమ్మకు విప్లవ జోహార్లు

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని వెంకట్రాంపురంలో కన్నెబోయిన జానమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం మృతి చెందారు. ఆమె మృతి పట్ల సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కమిటీ విచారాన్ని వ్యక్తం చేస్తూ, జానమ్మ మృతదేహంపై బయ్యారం సబ్ డివిజనల్ కమిటీ కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు, రామచంద్రుల మురళి, గ్రామ కమిటీ సభ్యులు పూలమాల వేసి విప్లవ నివాళుల



ర్పించారు. జానమ్మ సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు దొరన్న కుటుంబంతో విడదీయరాని బంధంగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో అనేక సేవలు అందించిందని పేర్కొన్నారు. జానమ్మ రహస్య పార్టీకి అందించిన సహాయ సహకారాలు పార్టీ మర్చిపోలేని వని కొనియాడారు. పార్టీ తరపున దొరన్న కుటుంబం తరపున, విప్లవ జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి బంధు మిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందగిరి సత్యం, బొల్లం సమక్క, వల్లాల బిక్షం, కమటం వీరయ్య కొండ సాయమ్మ, దిడ్డి చంద్రయ్య,రావుల వెంకటమ్మ, దిద్ది లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



ఇండ్ల స్థలాలు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-నెల్లికుదురు

హక్కుపత్రాలు ఇచ్చిన పేద కుటుంబాలకు చెందిన ప్రజలకు ఇళ్ల స్థలాలు తక్షణమే కేటాయించాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్‌కు వినతిపత్రాన్ని అందించినట్లు రామన్నగూడెం పేద ప్రజలు నరసయ్య ప్రభాకర్, రాములు, పద్మ, యాక లక్ష్మి, నరసమ్మ, మంజుల, అంజమ్మ తెలిపారు. ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్‌ను గ్రామస్తులు కలిసి వారి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఇంటిస్థలాల కోసం నిరుపేదలకు పట్టాలిచ్చారు. కానీ అట్టి స్థలాలకు హద్దులు నిర్వహించి ఇప్పటివరకు ఇవ్వలేదు అని అన్నారు. హక్కు పత్రాలు ఇచ్చిన లబ్ధిదారులకు వెంటనే వారికి కేటాయించిన స్థలాలలో ఒక్కొక్క ప్లాటుకు హద్దులు కేటాయించి ఇవ్వాలని కోరారు. మాకు 1998లో రామన్నగూడెం గ్రామంలో 62వ సర్వే నెంబర్ భూమిలో మా గ్రామ ప్రజలకు 60 మందికి గతంలోనే హక్కు పత్రాలు ఇచ్చారని, వాటికి అధికారులు హద్దులు కేటాయించక పోవడంతో మేము ఆ భూమిలో ఇండ్లు నిర్మించుకోలేక పోయామని తెలిపారు. వెంటనే ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ చొరవ తీసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి అట్టి భూములకు హద్దులు నిర్ణయించి ఇంటి స్థలాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంజుల, అంజమ్మ, చంద్రయ్య, వీరస్వామితో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-దంతాలపల్లి

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 2006-2007 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు వేణు మాధవరెడ్డి, నరసింహారెడ్డి, బివి రావు, రవిలతో పాటు ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుధాకర్, కర్ణ సాగర్, అనంతలక్ష్మి, రవి, తదితరులు పాల్గొన్నారు.



చిన్నారులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండలంలో ఉప్పరపల్లి, ఇంటికన్నె గ్రామాలలో నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఉప్పరపల్లి గ్రామాధ్యక్షులు మంచాల ఏకరాజ్యం కూతురు అక్షర, ఇంటికన్నె గ్రామానికి చెందిన శ్రీనివాస్ కూతురు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ నీలం దుర్గేష్ సుహాసిని, ఇంటికన్నె గ్రామ మాజీ సర్పంచ్ గణపారపు సరిత రమేష్, సంకు శ్రీనివాస్ రెడ్డి, పలుస ఉపేందర్, సోమ మధు, కమటం శ్రీనివాస్, యాకూబ్ రెడ్డి, ఏర్పుల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు ఎవ్వరు ఆందోళన చెందవద్దని, రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని ఆదివారం ఎమ్మెల్యే పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులకు సూచించారు. తడిసిన ధాన్యాన్ని నాణ్యత లోపం పేరుతో రైతులను రైస్ మిల్లర్లు ఇబ్బందులు పెడితే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తరలించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి : సీపీఎం



మహబూబాబాద్‌లో...







గార్లలో...

నవతెలంగాణ-మహబూబాబాద్

పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ పిలుపు నిచ్చారు. ఆదివారం సీపీఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభను స్థానిక భూపోరాటం కేంద్ర వద్ద పార్టీ పట్టణ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన సీపీఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శమని, వ్యవసాయ కూలీల కోసం కూలీ సంఘాన్ని స్థాపించి కూలీలకు శ్రమకు తగ్గ వేతనం కోసం పోరాడారని, అంటరానితనానికి వ్యతిరేకంగా తన ఇంటి నుండే ఉద్యమాలు మొదలుపెట్టారని, సుందర రామ్ రెడ్డిగా ఉన్న తన పేరును సుందరయ్యగా మార్చుకున్నారని దళితుల బావిలో నీటిని తీసుకొచ్చి తన ఇంటి బావిలో పోసి మనుషులంతా సమానమేనని, ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్న రోజుల్లో సుందరయ్య కమ్యూనిస్టు పార్టీ తరపున పార్లమెంటులో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారని, తను మాట్లాడే మాట, ప్రతిఅంశంపై స్పష్టమైన అవగాహనతో మాట్లాడేవాడని, తను పెట్టే చర్చ ప్రతి ఒక్కరు ఎంతో గౌరవంగా స్వీకరించేవారని, తను పార్లమెంటులో ప్రసంగిస్తున్నప్పుడు అధికార పార్టీ నాయకులు కూడా ఎంతో శ్రద్ధతో వినేవారని, పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లి అందరికి ఆదర్శంగా నిలిచారని నేటి రాజకీయ నాయకులు సుందరయ్యను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా నాయకులు సమ్మెట రాజమౌళి, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు అల్లి శ్రీనివాస్ రెడ్డి, చీపిరి యాకయ్య, పట్టణ నాయకులు భానోత్ వెంకన్న, యమగాని వెంకన్న, తోట శ్రీనివాస్, బూర్గుల లక్ష్మణ్, బానోత్ శ్రీరామ్, ఎస్‌డి జానీ, పడిదల వినోద, విజయలక్ష్మి, అశ్విని, గోపి, ఎస్‌కే నిజం, సునీత, ప్రియాంక, అన్వేష్, లక్ష్మీపూర్ణ, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య స్ఫూర్తితో పోరాడాలి : ఆకుల రాజు

ఉద్యమ నిర్మాత ప్రముఖ నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమాలను ఉధృతం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల రాజు పిలుపు నిచ్చారు. సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో సుందరయ్య చిత్రపటానికి సిపిఎం సీనియర్ నాయకులు ఆమెడ నాగయ్య పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ మార్పు కోసం అనేక పోరాటాలు జరిపి విజయాలు సాధించాడని నేటి పాలకులు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల శ్రమ దోపిడి జరుగుతుందని, సుందరయ్య కలలు గన్న విప్లవ సాధన కోసం కార్మికులు, వ్యవసాయ కూలీలు, రైతులు, పేద మధ్యతరగతి ప్రజలంతా ఏకం కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి మడేటి కోటయ్య, నాయకులు నల్లపు సుధాకర్, మాల్సూర్, పిట్టల వెంకన్న, మలోత్ కిషన్, కట్ల కృష్ణయ్య, గంధసిరి శ్రీనివాస్, జ్యోతిబసు వీరేందర్, బానోతు దేవ తదితరులు పాల్గొన్నారు.

గార్ల : జీవితమంతా ప్రజా సేవకై అంకితం చేసిన త్యాగ ధనుడు, ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడు, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు పుచ్చలపల్లి సుందరయ్య భావితరాలకు స్ఫూర్తిగా నిలిచారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు భాస్కర్ అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని సీపీఎం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషను సమీపంలో ఉన్న సుందరయ్య స్తూపం వద్ద సుందరయ్య చిత్ర పటానికి పూల మాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ముందుగా పార్టీ జెండాను భాస్కర్ ఎగురవేశారు. అనంతరం భూక్య హరి నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో భాస్కర్ మాట్లాడుతూ చిన్నతనం నుండే పోరాట తత్వాన్ని అలవరచుకున్న సుందరయ్య అట్టడుగున అణగారిన వర్గాల ప్రజల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని, పేదలకు నిత్యావసర వస్తువులు అందించటం, వైద్యం అందించడం కోసం కృషి చేశారని చెప్పారు. ఎంపిగా ఉన్న సుందరయ్య పార్లమెంట్‌కు సైతం సైకిల్ మీద వెళ్లి నిరాడంబరమైన జీవితాన్ని గడిపారని, పార్టీ కోసం బిడ్డలను కూడ కనని సుందరయ్య నిజమైన కమ్యూనిస్టు ఎలా ఉండాలో ఆచరణలో చూపిన మహా నాయకులు అని సుందరయ్య సేవలను కొనియాడారు. స్వార్ధ పూరితమైన రాజకీయాలు రాజ్యం ఏలుతున్న నేటి కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న సరళీకృత, ఆర్థిక విధానాలపై ప్రజలను సమీకరించి పోరాటాలు చేయడం, సుందరయ్య పోరాట వారసత్వాన్ని భావితరాలకు అందించడమే సుందరయ్యకు ఇచ్చే నిజమైన నివాళులు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్, సీపీఎం, ప్రజా సంఘాల నాయకులు కె.ఈశ్వర్ లింగం, వి.వెంకటేశ్వర్లు, ఐ.గోవింద్, ఎ.వీరాస్వామి, కె.సత్యవతి, యం.నాగమణి, సిహెచ్.ఎల్లయ్య, బి.లోకేశ్వరావు, జె.సత్యం, మోహన్, వశ్యా, టి.రమా, ఎ.రామకృష్ణ, వి.కొండయ్య, బాజీ, కె.రామకృష్ణ, జి.అశోక్, సింగం వెంకటేశ్వర్లు, ఎస్.నాగరాజు, జి.వీరభద్రం, లక్ష్మయ్య టి.నవీన్, టి.నాగేశ్వరరావు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.



కేసముద్రం రూరల్‌లో...



నెల్లికుదురులో...

పినిరెడ్డిగూడెం, ముల్కనూరు శాఖల అధ్వర్యంలో...

పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని మండలంలోని పినిరెడ్డిగూడెం, ముల్కనూరు గ్రామ శాఖల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పినిరెడ్డిగూడెం గ్రామంలో సుందరయ్య స్తూపం వద్ద జెండాను మల్లెల నాగమణి ఎగుర వేశారు. ముల్కనూరు గ్రామంలో సినియర్ జక్కుల లక్ష్మయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో జిల్లా నాయకులు భూక్య హరి నాయక్, విపి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉన్నతమైన కుటుంబంలో జన్మించిన సుందరయ్య బడుగు బలహీన, అట్టడుగు వర్గాల ప్రజలకు అండగా నిలిచి తన జీవితాన్ని పోరాటాలకు అంకితం చేసి కమ్యూనిస్టు గాంధీగా పేరుగాంచారని సుందరయ్య సేవలను కొనియాడారు. సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని పోరాట వారసత్వాన్ని ముందుకు తీసుక పోవాల్సిన బాధ్యత ప్రతి కమ్యూనిస్టు పై ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల, శాఖ నాయకులు సిహెచ్ ఎల్లయ్య, జె.సత్యం, పి.ఉపేందర్, వీరన్న, నాగేశ్వరరావు, జిన్నా, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : మండల కేంద్రంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి ఆదివారం సీఐటీయూ చిన్నగూడూరు మండలాధ్యక్షులు రహీం పాషా అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు గునిగంటి మోహన్ పాల్గొని చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సుందరయ్య జీవితం ఆద్యంతం సేవ, ఉద్యమాలు, పోరాటాలతో, నిరాడంబరతతో ముడిపడి ఉందన్నారు. విద్యార్థి దశలో స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ నాయకుడుగా తదుపరి కమ్యూనిస్టుగా మారి దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో కీలకపాత్ర పోషించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ నాయకులు కందుకూరి సుధాకర్, రాంబాబు, రమేష్, బిక్షం తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అనీ సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. ఆదివారం స్థానిక సీపీఎం పార్టీ మండల కార్యాలయంలో పార్టీ మండల కమిటీ సభ్యులు సోమిరెడ్డి అధ్యక్షతన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా హాజరైన అశోక్ మాట్లాడుతూ పిల్లలు ఉంటే సమాజానికి సేవ చేయలేమని భావించిన ఆయన భార్య లీలావతికి కుటుంబ నియంత్రణ చేయించి సమాజ సేవలు అందించిన గొప్ప ఆదర్శ దంపతులు సుందరయ్య అని గుర్తు చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం హర్నిశలు పాటుపడుతూ, తాను నమ్మిన సిద్ధాంతాలకు చివరి వరకు కట్టుబడ్డ మహనీయుడు సుందరయ్య అని తెలిపారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పార్టీ కార్యకర్తలు నిత్యం ప్రజలతో ఉండి వాటిని ఎండ గడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని వారు కార్యకర్తలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు డోనకదుర్గయ్య, తాళ్ల వెంకటేశ్వర్లు, పున్నం సారయ్య, జంజిరాల శంకర్, కొండ రాము, తిమ్మిడి రవి తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ : పీడిత ప్రజల ఆశాజ్యోతి, దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత నిస్వార్థంగా పార్టీ కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప ఆదర్శవంతులు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం నేత నందిపాటి వెంకన్న అన్నారు. ఆదివారం మరిపెడ మండలంలో అబ్బాయిపాలెం, గుండెపూడి, ఎల్లంపేట, తాళ్లఉకల్, రాంపురం, మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని పలు కేంద్రాలలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. సీపీఎం, సీఐటీయూ ఆధ్వర్యంలో జరిగిన సభలో సీపీఎం మండల కమిటీ నాయకులు నందిపాటి వెంకన్న పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నెల్లూరు జిల్లా అలగాను పాడులో ధనిక కుటుంబంలో జన్మించిన సుందరయ్య పీడిత ప్రజల కోసం తన జీవితాన్ని ధారబోశారని పేర్కొన్నారు. వ్యవసాయ కూలీలకు సన్నా, చిన్నకారు రైతుల కోసం అనేక పోరాటాలు నిర్వహించారని తెలిపారు. సుందర రామ్ రెడ్డి ఆయన భాగానికి వచ్చిన 100 ఎకరాల తన సొంత భూమిని పేదలకు పంచిపెట్టి సుందరయ్య అందరయ్యగా మారాడన్నారు. ఆయన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొంటూ చాకలి ఐలమ్మ, దొడ్డి కొమరయ్య, బందగి, రావి నారాయణరెడ్డి, మల్లు స్వరాజ్యం లాంటి నాయకులతో వీర తెలంగాణ పోరాటంలో పనిచేశారన్నారు. కుళ్లిపోయిన నేటి రాజకీయ వ్యవస్థలో మార్పు రావాలని సుందరయ్య కోరుకున్నారని, సుందరయ్యకు దేశ వ్యాప్తంగా లక్షలాదిమంది అభిమానులను కూడగట్టుకున్న నాయకుడు అన్నారు. దళితుల ఇళ్లల్లో ఉంటూ వారి జీవన స్థితిగతులను అధ్యయనం చేసి వారి హక్కులకోసం పాదయాత్ర చేశారని పేర్కొన్నారు. అలాంటి మహనీయుని బాటలో నేటి యువతరం ప్రయాణించాలని వెంకన్న కోరారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, మండలాధ్యక్షులు బండా వీరస్వామి, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు జినక చిన్న ఉపేందర్, రాజు, ఎర్ర వెంకన్న, కామిడ్ల వెంకన్న, జినక రామ్మూర్తి, జామ్మూర్తి, బాష్పంగు వీరన్న, ఎడెల్లి అశోక్, తీగల పూలమ్మ జిన్న సోమయ్య, ఉపేంద్ర, తీగల యాకయ్య, జిన్న రవి పాల్గొన్నారు.

బయ్యారం : పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండా రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధులు అన్నారు. ఆదివారం స్థానిక వేజేళ్ళ సైదులు రావు భవనంలో వల్లాల వెంకన్న అధ్యక్షతన జరిగిన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభలో వారు పాల్గొని మాట్లాడారు. పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం హర్నిశలు పాటుపడుతూ, తాను నమ్మిన సిద్ధాంతాలకు చివరి వరకు కట్టుబడ్డ మహనీయుడు సుందరయ్య అని పేర్కొన్నారు. సుందరయ్య వర్ధంతి సందర్భంగా పార్టీ కార్యాలయం, బస్టాండ్ సెంటర్లో, సంత రోడ్డు, ఏరియాలలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెరుగు వెంకన్న, ఎస్.చంటి, తిరుపతిరావు, ఎస్.బొబ్బిలి, వెన్ను మోహన్, డి.పెంటయ్య, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

మండల పరిధిలోని కొత్తపేటలో కామ్రేడ్ సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఎం మండల కార్యవర్గ సభ్యులు బల్లెం ఆనందరావు పూలమాలవేసి నివాళులు అర్పించారు. కొత్తపేట శాఖ ఆధ్వర్యంలో ఎర్రి భిక్షం అధ్యక్షతన సుందరయ్య వర్ధంతి సభ ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవదానం, కడారి విజయ, ముత్యాలు, పద్మ, రవి తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : ఆశయాలు ఆలోచనలోనే కాదు పేరులో కూడా కులం ప్రస్తావన ఉండకూడదని పుచ్చలపల్లి సుందర్ రామిరెడ్డి సుందరయ్యగా పిలిపించుకున్న ఆదర్శప్రాయుడు సుందరయ్య అని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్ అన్నారు. ఆదివారం కేసముద్రం మండలం తాళ్లపూసపల్లిలో పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సభ జరిగింది. ఈ సభ సీపీఎం పార్టీ మండల నాయకులు కోడిశాల వెంకన్న అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాగమ్మ, రాజశేఖర్, మురళి, జ్యోతి, సరిత, కవిత, రమ తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో సుందరయ్య వర్ధంతి ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి పెరమాండ్ల తిలక్ బాబు మాట్లాడుతూ అణగారిన ప్రజల కోసం అనేక సేవలు చేసి చిన్న వయసులోనే జైలు జీవితం గడిపి ప్రజా సేవలో చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బాణాల యాకన్న ఐలు గణేష్, బాబు గౌడ్, గుగులోత్ శ్రీనివాస్, వెంకన్న, మోహన్, శోభన్, చాంప్ల తదితరులు పాల్గొన్నారు.





చిన్నగూడూరులో...



తొర్రూరులో...



మరిపెడలో...



బయ్యారంలో...



దంతాలపల్లి : కామ్రేడ్‌పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా సీపీఎం పార్టీ నాయకులు మోహన్ పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కుమ్మినేని రామేశ్వరం, వెంకటరమణ, వెంకన్న, చిత్రా రెడ్డి, సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను గెలిపించాలి

- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య

నవతెలంగాణ-గార్ల

ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను పట్టభద్రులు అధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. మండలంలోని కృష్ణ తార ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడారు. అనేక మంది బలిదానాల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగులు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎన్నో ఆశాలతో పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో ఎదురు చూశారని వారి ఆశలపై గత బీఆర్ఎస్ ప్రభుత్వం నీళ్ళు చల్లిందని మండి పడ్డారు. దశాబ్ద కాలం పాటు అనేక సంక్షేమ పథకాలకు దూరంగా ప్రజలు, ఉద్యోగాలు రాని నిరుద్యోగులు కాంగ్రెస్‌కు పట్టం కట్టారని వారి ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని హామీలను నెరవేర్చడానికి కృషి చేస్తామని చెప్పారు. ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న తీన్మార్ మల్లన్నను నియోజకవర్గ పట్టభద్రులు భారీ మెజారిటీతో గెలిపించాలని, దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగులను మోసం చేసిన బీజేపీ, బీఆర్ఎస్‌లను పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో చిత్తుగా ఓడించాలని పిలుపు నిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్‌ను గెలిపిస్తే నిరుద్యోగులు, ఉద్యోగస్తుల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, పిఏసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, జెడ్పీటీసీ జాటోత్ ఝాన్సీలక్ష్మీ, ఎంపిపి బట్టు నాగరాజు, మాజీ ఎంపీపీ మాళోత్ వెంకట్ లాల్, ఎంపీటీసీ అజ్మీర్ ఫరేంగస్, కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు గుండా వెంకటరెడ్డి, గంగావత్ రాంసింగ్, బి.నాగేశ్వరావు, ఎస్.ప్రవీణ్ కుమార్, జి.శ్రీను, టి.కృష్ణ గౌడ్, యం.రాము గౌడ్, షంషాద్ బేగం, జి.హరి కిషన్, బి.శ్రీను, యాకూబ్ పాషా, బి.హతిరాం, కె.జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించండి : మాజీ మంత్రి దయాకర్ రావు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని శ్రీనివాస గార్డెన్‌లో పాలకుర్తి నియోజకవర్గం సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో నిలబడ్డ కాంగ్రెస్ అభ్యర్థి ఒక బ్లాక్ మెయిలర్ అని అతనిని పట్టభద్రులు ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని, కాబట్టి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, మండలాధ్యక్షులు పసుమర్తి సీతారాములు, టౌన్ అధ్యక్షులు ప్రదీప్ రెడ్డి, కుర్ర శ్రీనివాస్ గౌడ్, వివిధ మండల పార్టీ నాయకులు గాంధీ నాయక్, ఈదురు ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



సెలవుల్లోనే బదిలీలు, పదోన్నతులు పూర్తి చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్



నవతెలంగాణ-మహబూబాబాద్

ఉపాధ్యాయుల పదోన్నతులకు ఏర్పడిన న్యాయపరమైన ఆటంకాలు తొలగిపోయినందున గత అక్టోబర్‌లో అర్ధాంతరంగా నిలిపివేసిన బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను వెంటనే పునఃప్రారంభించాలని, గిరిజన సంక్షేమ పాఠశాలలు, గురుకులాల్లో ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను కూడా వేసవి సెలవుల్లోనే పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టిఎస్ యూటీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక టిఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో మహబూబాబాద్ మండలాధ్యక్షులు జి.సంజీవ అధ్యక్షతన నిర్వహించిన సంఘ కార్యకర్తల సమావేశంలో షేక్ యాకూబ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తొమ్మిదేళ్ళుగా పదోన్నతులు, ఆరేళ్ళుగా బదిలీలు లేక ఉపాధ్యాయులు, విద్యార్థులకు తీరని నష్టం జరుగుతున్నదని, సకాలంలో స్పందించి సమస్యలను పరిష్కారం చేయటంలో విద్యాశాఖ కమిషనర్ శ్రీదేవసేన నిర్లక్ష్యం కారణంగానే పదోన్నతుల్లో ప్రతిష్టంభన ఏర్పడిందని, ఇటీవల ఎన్‌సీటీఈ ఇచ్చిన వివరణ, హైకోర్టు మధ్యంతర ఉత్తర్వుల ప్రకారం పదోన్నతులకు ప్రధానోపాధ్యాయులు, పాఠశాల స్థాయి మారని సందర్భంలో 23.08.2010కి పూర్వం నియామకమైన ఉపాధ్యాయులకు టెట్‌తో నిమిత్తం లేకుండా పదోన్నతులు ఇవ్వాలని స్పష్టం చేయబడినందున ఉపాధ్యాయుల్లో టెట్ టెన్షన్ నుండి ఉపశమనం లభించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకుగురువారం యూఎస్‌పీసీ,జాక్టో ప్రతినిధులతో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం చర్చలు జరిపారని, ఆ సందర్భంగా ఎన్నికల సంఘం అనుమతితో పదోన్నతులు, బదిలీల నిర్వహిస్తామని ఇచ్చిన హామీ అమలుకు సత్వరమే పూనుకోవాలని కోరారు. విద్యాశాఖ వైఫల్యాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి రోజురోజుకి దిగజారి పోతుందన్నారు. ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) నిర్వహణలో సైతం విద్యాశాఖ అసమర్థత వెల్లడైందన్నారు. టెట్ విషయంలో ఎన్సీటిఈ ఏప్రిల్ 8న ఇచ్చిన వివరణను కమిషనర్ వెల్లడించకుండా ఉపాధ్యాయులతో టెట్‌కు దరఖాస్తు చేయించడం ద్వారా లక్షలరూపాయలు వృథా చేయించారని, ఉపాధ్యాయులను మానసిక ఆందోళనకు గురిచేశారని యాకూబ్ ఆరోపించారు. విద్యాశాఖలో సంక్షోభానికి కారణమైన కమిషనర్ శ్రీదేవసేనను ఆ బాధ్యతలనుండి తక్షణమే తొలగించాలని డిమాండ్ చేశారు. ట్రెజరీల్లో ఆమోదం పొంది ఆర్థికశాఖ వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులన్నింటినీ వరుసక్రమంలో తక్షణమే విడుదల చేయాలని, బకాయిపడిన 4వాయిదాల డీఏలను విడుదల చేయాలని, నూతన ఉపాధ్యాయుల నియామకాలు జరిగే వరకు పాఠశాలల్లో విద్యావాలంటీర్లను, పారిశుధ్య నిర్వహణకు కార్మికులను నియమించాలని, అసంపూర్తిగా ఉన్న మనఊరు-మనబడి పనులకు నిధులు కేటాయించి సత్వరమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బి.హరి నాయక్, యు.సురేష్, మంద వెంకట్, కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ - ఒకరు మృతి

- వైద్యులు లేకపోవడంతోనే మృతి చెందినట్లు కుటుంబ సభ్యుల ఆరోపణ



నవతెలంగాణ-గార్ల

ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్న ప్రమాదంలో యువకుడు మృతి చెందిన విషాద సంఘటన గార్ల మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం బుద్దారం పంచాయతీ వెంకటాపురం గ్రామానికి చెందిన ఇస్లావత్ అశోక్ (38) గార్ల నుండి వెంకటాపురం వైపు వెళ్తుండగా డోర్నకల్ నుండి ఇల్లందు వైపు వెళ్తున్న కొమరారం గ్రామానికి చెందిన బానోత్ భాస్కర్ అనే వ్యక్తి తన భార్య, కూతురుతో కలిసి ద్విచక్ర వాహనంపై వస్తుండగా తీర్లాపురం గ్రామ సమీపంలో ఎదురెదురుగా ఢీ కొన్నాయి. తీవ్ర గాయాలైన అశోక్‌ను స్థానికులు స్థానిక సిహెచ్‌సి హాస్పిటల్‌కు తరలించగా వైద్య సిబ్బంది ప్రథమ చికిత్స చేసి మానుకోట జిల్లా హాస్పిటల్‌కు తరలిస్తున్న క్రమంలో మృతి చెందారు. గాయపడిన భాస్కర్, అతని భార్య, కూతురులను జిల్లా ప్రభుత్వ హాస్పిటల్‌కు 108 తరలించారు. మృతుడికి భార్య, పిల్లలు ఉన్నారు.

సకాలంలో వైద్యం అందకపోవడంతోనే మృతి చెందినట్లు అరోపణ

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అశోక్‌ను స్థానిక హాస్పిటల్‌కు వైద్యం నిమిత్తం తీసుకువచ్చిన క్రమంలో హాస్పిటల్‌లో ఇద్దరు నర్సులు మాత్రమే ఉన్నారని, 30 నిమిషాల పాటు హాస్పిటల్‌కు తీసుకు వచ్చిన అశోక్‌ను సిబ్బంది సిఆర్‌పి చేసినప్పటికీ వైద్యులు లేక సకాలంలో వైద్యం చేయకపోవడంతోనే అశోక్ మృతి చెందారని కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్థులు అరోపిస్తున్నారు.

ఘనంగా పెద్దమ్మతల్లి దేవాలయ వార్షికోత్సవం

హాజరైన ఎమ్మెల్యే జీఎస్సార్



నవతెలంగాణ-గణపురం

మండలంలోని చెల్పూర్ గ్రామంలో పెద్దమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామస్తులు, ముదిరాజ్‌లు, నిర్వహణ కమిటీ సభ్యుల కృషి పట్ల హర్షం వ్యక్తం చేశారు. దేవాలయానికి కాంపౌండ్ నిధులు మంజూరు చేస్తానన్నారు. అంతేకాక పెద్దమ్మ తల్లి గుడి అభివృద్ధికి తమవంతుగా ఆర్థిక సహాయాన్ని అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కోళ్ల పందాల స్థావరాలపై

పోలీసుల దాడులు

నవతెలంగాణ-గణపురం

గణపురం మండల కేంద్రంలో ఆదివారం కోళ్ల పందెం స్థావరాలపై పోలీసులు మెరుపు దాడులు చేసి 11 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై మచ్చ సాంబమూర్తి ఆదివారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలో కొందరు కోడిపందాలు ఆడుతున్నారనే సమాచారంతో తన సిబ్బందితో అక్కడికి వెళ్లి దాడులు చేశారు. 3 కోడిపుంజులు, 2 కత్తులు స్వాధీనం చేసుకొని 11 మంది పై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు .

'25, 26న పటేల్ ఎంట్రైర్ ప్రేన్యుర్స్ నెట్‌వర్క్ మహెూత్సవ్'



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

ఈ నెల 25,26 న హైదరాబాద్ లో జరిగే పటేల్ ఎంట్రైర్ ప్రేన్యుర్స్ నెట్వర్క్ మహెూత్సవ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జయ శంకర్ భూపాలపల్లి జిల్లా పెన్ వాలంటీర్ డాక్టర్ శ్రీనివాస్, కస్తూరి సాయి కృష్ణ, మున్నూరు కాపు సంఘం నాయకులు కోరారు. ఈ నెల 25,26 న శ్రీ రాజరాజేశ్వరి గార్డెన్స్ సికింద్రాబాద్‌లో జరిగే పెన్ మహెూత్సవ్ కార్యక్రమ వాల్ పోస్టర్‌ను భూపాలపల్లి లోని శ్రీనివాస హాస్పిటల్ లో మున్నూరు కాపు సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మున్నూరు కాపు వ్యాపారస్తులకు అన్ని వర్గాల వారికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు. హైదరాబాద్ లో జరిగే పెన్ మహెూత్సవ్‌కు అధిక సంఖ్యలో హాజరై సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్, మాచర్ల సంతోష్, రాసమల్ల సంజీవ్, రాసమల్ల కిషన్, తోట శ్రీనివాస్, సుంకరి వెంకట్, ఆకుతోట ప్రవీణ్, బండారి రమేష్, భాసాని శ్యామ్, తులశగారి రవీందర్, కొండా రామ్మూర్తి పాల్గొన్నారు.

బాధితురాలికి పోగొట్టుకున్న పర్సు అందజేత



నవతెలంగాణ-మహదేవపూర్

మంథని నుండి పెద్దపల్లి వెళ్లే హెచ్‌పీడీ- 1 సర్వీస్ బస్సులో ప్రయాణికురాలు రాణి ఆదివారం తన కుటుంబ సభ్యులతో కలిసి మంథనిలో బస్సు ఎక్కింది. కాగా ఆమె తనకు చెందిన పర్సును బస్సు లోనే మరిచిపోయి బస్సు దిగి ఇంటికి వెళ్లింది. బస్సు సీటు కింద పడి ఉన్న పర్సును కండక్టర్ గుర్తించి ప్రయాణికురాలి వద్దకు వెళ్లి పోగొట్టుకున్న పర్సు అందజేశారు. అయితే పర్స్‌లో రూ.10,00,0వేలు, తదితర విలువైన వస్తువులు ఉన్నాయి. ఈ సందర్భంగా ఆ ప్రయాణికు రాలు, ఆమె కుటుంబ కుటుంబ సభ్యులు టిజి ఆర్టీసికి, బస్సు డ్రైవర్ కండక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. సదరు కండక్టర్ మహదేవపూర్ మండల కేంద్రానికి చెందిన వ్యక్తిగా మంచి గుర్తింపు ఉంది. గతంలో భూపాలపల్లి మంథని ఆర్టీసీ డిపోలో పనిచేస్తూ వికలాంగులకు ప్రతి గ్రామానికి వెళ్లి బస్సు పాసులు ఇవ్వడంతో పాటు కాలేజీ పాఠశాల విద్యార్థుల కోసం ఆర్టీసీ బస్సు సౌకర్యాలు కల్పించడంలో కృషి చేశారు.

కిరీటి ఆత్మహత్య ఘటనపై విచారణ చేపట్టాలి

సీఎంఓఏఐ ప్రతినిధుల వినతి



నవతెలంగాణ -కోల్‌బెల్ట్

శ్రీరాంపూర్ ఏరియా ఎన్టీపీసీలో ఇంజినీర్‌గా పని చేసే ఎస్ఈ కిరీటి ఆత్మహత్య ఘటనపై విచారణ చేపట్టాలని కోరుతూ శనివారం భూపాలపల్లి ఏరియా ఇన్‌చార్జీ జనరల్ మేనేజర్ ఎస్ కవింద్రకు భూపాలపల్లి ఏరియా సీఎంఓ ఏఐ అధికారుల సంఘం ప్రతినిధులు వినతి పత్రాన్ని ఇచ్చారు. అనంతరం భూపాలపల్లి ఏరియా సీఎంఓ ఏఐ అధ్యక్షులు టి వెంకటరామిరెడ్డి మాట్లడుతూ అధికారి పని ఒత్తిడి, విజిలెన్స్ అధికారుల విచారణ పేరుతో వేధించడంతోనే ఆత్మహత్య చేసుకున్నట్టు లేఖలో పేర్కొన్నారని తెలిపారు. సరైన వసతులు లేకున్నా సంస్థ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న అధికారుల పరిస్థితి అర్థం చేసుకోకుండా అనవసర ఒత్తిడి పెంచుతూ అధికారుల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు. ఇలాంటి చర్యల వల్ల సంస్థ ఉత్పత్తి, ఉత్పాదకతపై ఎనలేని ప్రభావం పడుతుందని యాజమాన్యాన్ని హెచ్చరించారు. అధికారి కిరీటి ఆత్మహత్యపై విచారణ జరిపించి నిందితులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ జ్యోతి ఏజీఎం(ఐఈడి), అజ్మీర తుకారాం డీజీఎం(పర్సనల్), కుమార స్వామి డీజీఎం(ఎస్టేట్స్), ఆయా గనుల మేనేజర్లు పాల్గొన్నారు.

బాధితురాలికి పోగొట్టుకున్న మొబైల్ అందజేత

నవతెలంగాణ-మహదేవపూర్



మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం పోలిస్‌స్టేషన్ పరిధి కాళేశ్వరం గ్రామానికి చెందిన రచ్చ గౌరక్క తన రియల్‌మి మొబైల్‌ను చెన్నూరు ఏరియాలో పోగొట్టుకుంది. వెంటనే బాధితురాలు కాళేశ్వరం పోలిస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయగా ఎస్ఐ భవాని సేన్ స్పందించి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఐఎంఈఐ నెంబర్ బ్లాక్ చేసి వరంగల్‌కు చెందిన వ్యక్తి వద్ద ఫోను ఉన్నట్లు గుర్తించి రికవరీ చేశారు. ఆదివారం బాధితురాలికి ఫోన్ అప్పగించారు. ఇలానే కాళేశ్వరం పోలిస్‌స్టేషన్ పరిధిలో 10-15 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు కాళేశ్వరం పోలీసులు అప్పగించినట్టు ఎస్ఐ తెలిపారు.

'జీలుగ' పంపిణీ ఎప్పుడో..?

- సొసైటీలకు చేరని సబ్సిడీ విత్తనాలు
- అదును దాటుతోందని రైతులు ఆందోళన

నవతెలంగాణ-మల్హర్‌రావు

రైతులకు సబ్సిడీ జీలుగ విత్తనాలు సకాలంలో అందించే విషయంలో వ్యవసాయ శాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.మే నెల పూర్తి కావస్తున్నా ఇంతవరకు మండలంలో జీలుగ విత్తనాలు పంపిణీ చేయలేదు. సొసైటీలకు ఇంకా స్టాక్ రాలేదని, ఇంకా వారం రోజులు పడతుందని వ్యవశాఖ అధికారులు పేర్కొంటున్నారు. దీంతో వానాకాలం సీజన్ పనులు ఆలస్యయ్యే పరిస్థితి కనిపిస్తోంది. నెలకు, పంటకు మేలు చేసే పచ్చిరొట్ట ఎరువు కోసం రైతులు మే మొదటి వారంలోనే జీలుగ విత్తనాలను కొనుగోలు చేసి పొలాల్లో చల్లేవారు. తొలకరి వర్షాలకు పెరిగిన చెట్లను 40 రోజులకు ట్రాక్టర్ తో కలియదున్ని నాట్లు వేస్తారు.కానీ జీలుగ విత్తనాలు ఇప్పటి వరకు సొసైటీలకు రాకపోవడంతో రైతుల్లో ఆందోళన నెలకొంది.విత్తనాలు ఎప్పుడు వస్తాయని ఎదురు చూస్తున్నారు.

500 మెట్రిక్ టన్నులు అబసరం....

మండలానికి 500 మెట్రిక్ టన్నుల జిలగ విత్తనాలు అవసరమని వ్యవసాయ శాఖ జిల్లా ఉన్నతాధికారులకు ఇండెంట్ పంపినట్లుగా తెలుస్తోంది. ఇందులో ఇప్పటి వరకు మండలానికి రాలేదు.దీంతో రైతులు బహిరంగ మార్కెట్లో ఎక్కువ ధరకు వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు.అధికారులు ఇక ఆలస్యం చేస్తే సొసైటీలకు సరఫరా చేసిన ప్రయోజనం ఉండదని రైతులు పేర్కొంటున్నారు. ఖరీఫ్ మండల వ్యాప్తంగా 16 ఎకరాల్లో వరి సాగు కానుంది.కనీసం 10 వేల ఎకరాలకైనా జీలుగ అవసరం ఉంటుంది.నెలాఖరుకైన రైతుల చేతికి సబ్సిడీ



జీలుగ విత్తనాలు అందిస్తే ఉపయోగకరంగా ఉంటుందని పలువురు రైతులు చెబుతున్నారు.

సబ్సిడీపై...

ప్రతి వానాకాలం సీజన్ ముందు రైతులకు అందజేసే జీలుగ విత్తనాల సబ్సిడీపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడం లేదు. గత రెండేళ్లుగా 60-65 శాతం సబ్సిడీపై విత్తనాలు ఇచ్చారు. కిలో ధర ఖరారైతే కానీ ఎంత అనేది తమకు సమాచారం ఉండదని సంబంధించిన అధికారులు పేర్కొంటున్నారు.

సుందరయ్య వారసత్వాన్ని కొనసాగించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు
- ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య 139వ వర్ధంతి

నవతెలంగాణ-భూపాలపల్లి





పుచ్చలపల్లి సుందరయ్య వారసత్వాన్ని కొనసాగించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని శ్రామిక భవనంలో పుచ్చలపల్లి సుందరయ్య 39 వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం సీనియర్ నాయకులు వెలిశెట్టి రాజయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో బంధు సాయిలు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పుచ్చలపల్లి సుందరయ్య మరో గాంధీ, ఆదర్శ కమ్యూనిస్టు నాయకుడని తెలిపారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించిన నాయకుడని వివరించారు. అంటరానితనం ఉండొద్దని సామాజిక ఉద్యమాలు నిర్వహించాడని, భారతదేశ స్వతంత్ర సంగ్రామంలో పాల్గొని బ్రిటిష్ వాళ్లకు వ్యతిరేకంగా పోరాటం చేశాడు. ఉన్నత చదువులు చదివి కమ్యూనిస్టు ఉద్యమానికి తన జీవితాన్ని మొత్తం ధారాధత్వం చేసిన ఆదర్శ నాయకదు అన్నారు. భూమికోసం, భుక్తి కోసం, పేద ప్రజల్ని విముక్తి, కోసం తెలంగాణ రైతన్న సాయుధ పోరాటాన్ని సాగించాడని, వెట్టి చాకిరి నిర్మూలనకు ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచాడని పదివేల గ్రామాలను విముక్తి చేసిన ఘనత పుచ్చలపల్లి సుందరయ్య కే దక్కుతుందన్నారు. ఆదర్శ వివాహం చేసుకుని పిల్లలను కనకుండా పార్టీ కోసమే జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. మతోన్మాదానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం చేశాడని, సుందరయ్య స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు, రైతన్న ఉద్యమాలు, విద్యార్థి యువజన ఉద్యమాలు, ఛాయ కూలీల పోరాటాలు, సామాజిక ఉద్యమాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మతోన్మాదాన్ని ఓడించడానికి ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్సీగా పోటీ చేస్తున్న తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు ఇచ్చి గెలిపించాలని పిలుపునిచ్చారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ పి రాజేందర్, ఏ రమేష్, మేకల మహేందర్, గడప శేఖర్, లక్ష్మయ్య, కోసర్ రమేష్, లక్ష్మక్క, ఉషారాణి, కోమాత, రజిని, రోజా, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలి

గోవిందరావుపేట :

ప్రతి ఒక్కరు సుందరయ్య స్ఫూర్తితో ఉద్యమించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని పసర గ్రామంలో పార్టీ కార్యాలయంలో కమ్యూనిస్టు పార్టీ దక్షిణ భారతదేశ ఉద్యమ నిర్మాత పోరాటయోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 39వ వర్ధంతి సభను అంబాల మురళి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పార్టీ మండల కార్యదర్శి తీగల ఆగిరెడ్డి హాజరై మాట్లాడుతూ సుందరయ్య జీవితం నేటి సమాజానికి ఆదర్శప్రాయమని అన్నారు. ఆయన చూపిన బాటలో ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని కోరారు. నేటి పాలకవర్గాల విధానాల వలన దేశంలో రోజురోజుకు సామాన్యులైన పేద మధ్యతరగతి ప్రజలు అనునిత్యం అనేక సమస్యలతో సతమతమవుతున్నారని అన్నారు. రైతులు పండించే పంటకు సరైన గిట్టుబాటు ధర ఇవ్వడం లేదని కార్మికులకు పనికి తగిన వేతనాలు అందడం లేదన్నారు. దళిత గిరిజనులకు ఉపాధి అవకాశాలు కొరబడ్డాయని ఆందోళన వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ప్రభుత్వాలు ప్రజలపై మోయలేని భారం వేస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సేవలను ప్రజలకు దూరం చేస్తూ బడా పెట్టు బడిదారులకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి ప్రజలంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. జిల్లా కమిటీ సభ్యుడు గొంది రాజేష్ మండల కమిటీ సభ్యులు ముమ్మడి ఉపేంద్రచారి, కొట్టెం కష్టారావు, నాయకులు పల్లపు రాజు, కడారి అశోక్, గణేష్, రాజేశ్వరి విజయ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్

నవతెలంగాణ - ములుగు



ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18వేలు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన ఎగ్జామ్స్ వెంటనే స్పష్టతనివ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ అన్నారు. స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో నీలాదేవి అధ్యక్షతన ఆదివారం ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రత్నం రాజేందర్ ముఖ్యతిధిగా హాజరై మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయిలో అన్ని గ్రామాల్లో అన్ని రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా రూ.18 వేల ఫిక్స్ వేతనం నిర్ణయం చేసి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల విధులు నిర్వహించిన ఆశలకు వెంటనే డబ్బులు చెల్లించాలని అన్నారు. జాబ్ చార్ట్ లో లేని సబ్ సెంటర్ డ్యూటీలు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా ప్రతినిధులకు లేని పారితోషికాల పద్ధతి ఆశాలకు ఎందుకని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఆశాలకు కూడా ఐ ఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.హెల్త్ కార్డులు, ప్రమాదబీమా, ఏఎన్ఎం పోస్టుల్లో ఆశాలకు 30 మార్కులు వేయిటేజ్ కలుపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుండెబోయిన రవిగౌడ్, చుంచు మంజుల, నాగమణి, దేవి, సరిత, పాపా, సంధ్య, భాగ్యలక్ష్మి, రమాదేవి, చంద్రావతి, రజిత, సుభద్ర, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

'జీవిత కాలాన్ని పొడిగించుకోవాలి'

నవతెలంగాణ - ములుగు

హెచ్ఐవి బాధితులు ఏఆర్టి మందులు వాడుతూ వారి జీవిత కాలాన్ని పొడిగించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రోగ్రామ్ ఆఫీసర్, టీబీ, ఎయిడ్స్ అండ్ లెప్రసీ డాక్టర్ రవీందర్ తెలిపారు. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి దిశా ములుగు క్లస్టర్ వారు తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ ఆర్గనైజేషన్ సమన్వయంతో ములుగు జిల్లాలో జాతీయ క్యాండిల్ లైట్ ర్యాలీ నిర్వహించగా డాక్టర్ రవీందర్ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ప్రతి సంవత్సరం మే మూడవ ఆదివారం నాడు హెచ్ఐవీతో మరణిం చిన వారి ఆత్మ శాంతి కోసం శ్రద్ధాంజలి ఘటిస్తూ క్యాండిల్స్ వెలిగించి రెండు నిమిషాలు మౌనం పాటిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దిశా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి,క్లినికల్ సర్వీస్ ఆఫీసర్ సారయ్య, డాటా మానిటరింగ్ అండ్ డాక్యుమెంటేషన్ ఆఫీసర్ సాయి,ఐసిటిసి కౌన్సిలర్లు, ల్యాబ్ టెక్నీషియన్లు ఏఎన్ఎమ్స్, ఆశా వర్కర్స్, మారి, లింక్ వర్కర్ స్కీం, కరుణామైత్రి పాజిటివ్ పీపుల్ నెట్వర్క్ ప్రతినిధులు, ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

అ'పూర్వ' సమ్మేళనం

నవతెలంగాణ-చిట్యాల



మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2010 బ్యాచ్‌కి చెందిన 10వతరగతి చెందిన పూర్వ విద్యా ర్థుల అపూర్వ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఎక్కడెక్కడో స్థిరపడి, చదువుకుంటున్న సుమారు 120 మంది పూర్వ విద్యార్థులు దాదాపు 15 సంవత్సరాల తర్వాత చదివిన పాఠశాలలోనే కలుసుకుని చిన్ననాటి బాల్యస్మృ తులు గుర్తు చేసుకున్నారు. అనంతరం తమకు హెడ్మాస్టర్‌గా ఉన్న సారంగ పాణితో పాటు ఉపాధ్యాయులు వీరగంటి రవీందర్, నరేందర్, కార్తీక్, సరిత, సదయ్య, ప్రకాష్, కుమార్, రాధికను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు మాస్ రమేష్, మాటూరి లవన్ బాబు, కుషన్ బాబూ, కటుకూరి సునీల్, దాసరపు సృజన్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభావంతులైన గౌడ విద్యార్థులకు ఆత్మీయ సన్మానం

నవతెలంగాణ- ములుగు



ములుగు జిల్లాలో పదవ తరగతి, ఇంటర్లలో మొదటి స్థానం సాధించిన గౌడ విద్యార్థులను కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లాకమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆదివారం ములుగు జిల్లా కేంద్రంలోని రిటైర్డ్ ఉద్యోగుల భవన్ లో కల్లు గీత కార్మిక సంఘం సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ పొన్నం సంతోష్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, జిల్లా అధ్యక్షులు పులి నరసయ్య గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. గౌడ విద్యార్థులు చదువులో ముందుండాలని చదువుతోనే ఎన్నో ఉన్నత స్థాయిలలో ఎదగవచ్చని అన్నారు. చదువుకు పేదరికం అడ్డురాదని విద్య ఉద్యోగ రంగాలలో గౌడ విద్యార్థులు ఉన్నతంగా రాణించాలని అన్నారు. పేద గౌడ విద్యార్థులకు కల్లు గీత కార్మిక సంఘం అండగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా మెరిట్ సాధించిన 20 మంది గౌడ విద్యార్థులను అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్‌గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు గుండెబోయిన శ్రీహరిగౌడ్, రావుల రాజేశ్వర్‌గౌడ్, పాలకుర్తి మధు గౌడ్, ఎలికట్టే రాములుగౌడ్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్నను భారీ మెజారిటీతో గెలిపించాలి

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అప్సర్ పాషా



నవతెలంగాణ - ములుగు(కన్నాయి గూడెం)

తీన్మార్ మల్లన్న ను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అప్సర్ పాషా కోరారు. కన్నాయిగూడెం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశానికి అప్సర్ పాషా, జెడ్పీటీసీ నామకరమ్‌చంద్ హాజరై మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ - ఖమ్మం - నల్గొండ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను గెలిపించాలని అన్నారు. గత పదేండ్ల పాలనలో దొరల అహంకారం, అక్రమాల్లో తెలంగాణ రాష్ట్ర తెలంగాణ యువత భవిష్యత్తు నిర్వీర్యం అయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన ఐదు నెలల్లో కాంట్రాక్టు ఉద్యోగులను శాశ్వత పద్ధతిలో ఎంపిక చేసిందని, మెగా డీఎస్సీ వేసిందని, ములుగులో వైద్య కళాశాల ప్రారంభం చేసి, వైద్య కళాశాలలో ఆరోగ్య శాఖలో ఉద్యోగ భర్తీ చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ బొల్లె భాస్కర్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్బు రమేష్, మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు సునార్కని రాంబాబు, జిల్లా టీపీసీసీ మీడియా కో కో ఆర్డినేటర్ సునార్కని సాంబశివ, కన్నాయిగూడెం టౌన్ అధ్యక్షులు మంగళ రాపు సత్యం, మండల యూత్ అధ్యక్షులు బోట నాగేష్, మండల కో ఆర్డినేటర్ దుర్గం ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ తడకల మధుకర్, మండల నాయకులు చిదరీ సుమన్, మండల ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు చేర్ప పగిడయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతుకను ఆదరించాలి

- యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు చింత క్రాంతి



నవతెలంగాణ-గోవిందరావుపేట

ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ - నల్గొండ - ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్న నీ ఆదరించి గెలిపించాలని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింత క్రాంతి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని పస్రా గ్రామం లో గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కొల్లు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముఖ్య యూత్ నాయకుల సమావేశంలో క్రాంతి హాజరై మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఉమ్మడి వరంగల్ - ఖమ్మం - నల్గొండ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ని గెలిపించాలని కోరారు. మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కు రణదీప్‌గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోరం రామ్మోహన్, గొంది కిరణ్, చెరుకుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి రెండు రోజులపాటు లక్ష్మీ నరసింహస్వామి జాతర

నవతెలంగాణ-మహదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ ఉమ్మడి మండలంలోని నీలంపల్లి గ్రామంలో ఈ నెల 20 నుండి 21వ తేదీ వరకు లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం, జాతర నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ,గ్రామ ప్రజలు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఆదివాసి కోయ సాంప్రదాయ బద్ధంగా కన్నుల పండువగా నిర్వహించే జాతరకు ఖమ్మం, కరీంనగర్ వరంగల్ జయశంకర్ జిల్లాలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. 20వ తేదీ ఎదురుకోలు, 22న హెూమం, స్వామి కళ్యాణం నిర్వహిస్తున్నట్లు జాతర కమిటీ వెల్లడించింది. అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పోలీసుల ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ

నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవపూర్ మండలం కాళేశ్వరం అంతరాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్, వాహనాల తనిఖీలు చేపట్టారు. సరైన ధ్రువ పత్రాలులేని వాహనదారులకు జరిమానా విధించి అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. వాహనదారులు హెల్మెట్ విధిగా ధరించాలని అన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట స్థానిక సివిల్ పోలీసులు, సీఆర్పీఎఫ్ పోలీసులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
6
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
సోమవారం | మే 20, 2024 | www.navatelangana.com

రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

నవతెలంగాణ-పర్వతగిరి

వానాకాలం సీజన్‌లో రైతులు భూమి సారవంతం కోసం ప్రధానంగా వేసే పచ్చిరొట్ట విత్తనాలు (1116 జీలుగలు 30కేజీల సంచుల విత్తనాలు) అందుబాటులోకి వచ్చాయని వ్యవసాయ విస్తరణ అధికారి సౌరపు రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఏనుగల్ క్లస్టర్‌లో ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ఏనుగల్లులో అందుబాటులో ఉన్నాయని, కావాల్సిన రైతులు తమ పట్టాదార్ పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ జిరాక్స్, మొబైల్ నెంబర్, బ్యాంక్ అక్కౌంట్ పాస్ పుస్తకం జీరాక్స్‌లతో రాగలరని తెలిపారు. ఎండాకాలం తొలకరి జల్లులు పడిన కారణంగా దుక్కులు లోతుగా చేసుకుంటే చీడ పీడ సమస్య తక్కువగా ఉంటుందని తెలిపారు.


(ఫైల్)

నరకానికి రహదారి రామన్నగూడెం రోడ్డు

పట్టింపు లేని అధికారులు, పాలకులు

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఏటూరునాగారం నుంచి రామన్నగూడెం మీదుగా కమలాపురం వరకు చేపట్టిన తారు రోడ్డు నరకానికి నకలుగా మారింది. పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ చేతులెత్తేశాడు. సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పాలకులకు అసలే పట్టింపు లేకుండా పోయింది. ప్రతిరోజు రామన్నగూడెం రామ్‌నగర్ లంబాడి తండా గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి వస్తూ ఉంటారు. రహదారి కంకర రాళ్లతో తేలి ఉండడంతో ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రాణాల చేతిలో పెట్టుకొని వాహనదారులు కాలం గడుపుతున్నారు. నిర్మించాల్సిన తారు, సిమెంట్ రోడ్డు ఏడాదిన్నర అయినా ముందుకు సాగడం లేదు. శిథిలమైన రోడ్డును తొలగించి కొత్తగా రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉండగా ఇంత వరకు చేపట్టకపోవడంతో ప్రజలు, గ్రామస్తులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు



పడుతున్నారు. కంకర పోసి వదిలేయడంతో వచ్చిపోయే వాహనాల టైర్లకు పక్చర్లు కావడంతో వాహనాలు నడిచే పరిస్థితి లేకుండా పోయింది. ప్రధానమంత్రి సడక్ గ్రామీణ యోజన పథకం కింద రూ.6 కోట్లతో నిధులు మంజూరు అయ్యాయి. 8 కిలోమీటర్లు తారు రోడ్డు, ఒక కిలోమీటరు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టాల్సి ఉంటుంది. ఈ వైపు ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో ఆటోలను నడిపేవారు. ఈ కంకర రోడ్డు వల్ల ఆటోలను కూడా నడపడం లేదు. దీంతో గ్రామస్తులు, కూలీలు, ప్రయాణికులు సైతం నాలుగు కిలోమీటర్లు నడుచుకుంటు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. ఇలా ఏడాదిన్నర నుంచి ఇదే తంతు కొనసాగుతుంది. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లు నిమ్మకు నీరెత్తినట్లు ఉండడంతో పనులు నత్తనడక సాగుతున్నాయి. దీనివల్ల 9 కిలోమీటర్ల మేర రోడ్డు అస్తవ్యస్తంగా ఉంది.

రైతుల ఇక్కట్లు

ఏటూరునాగారం నుంచి కమలాపురం వెళ్లే రోడ్డు ప్రధానంగా రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఈ రోడ్డు వెంట వరినాట్లు, మిర్చి కల్లాలు, ధాన్యం తరలింపు, కూలీల రాకపోకలకు ఎక్కువగా సాగుతున్నాయి. అయితే ఈ రోడ్డు పూర్తికాకుండా మధ్యలోనే నిలిపివేయడంతో ట్రాక్టర్లపై ప్రయాణించాలంటే కూడా ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన దుస్థితినెలకొంది. అంతేకాకుండా ఏటూరునాగారం జీసీసీ గోదాం నుంచి చేపల మార్కెట్ వరకు కేవలం బీటీ రెన్యూవల్ ఉండడంతో దానిని గుంతలను పూడ్చే పనులు చేపట్టారు. అయితే అక్కడ కూడా నూతన బీటీ వేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కేవలం కంకర, డస్ట్ నింపి గుంతలు పూడ్చివేస్తే మళ్లీ వాహనాల రద్దీకి గోతులు పడే అవకాశాలున్నాయని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు. బీటీ రెన్యూవల్ కాకుండా నూతనంగా నిర్మించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వారం రోజుల్లో పనులు మొదలవుతాయి

రోడ్డు నిర్మాణం పనులు మరో వారంలో మొదలై బీటీ నిర్మాణం పూర్తి చేయిస్తాం. ఇప్పటికే కావాల్సిన హెర్త్ వర్క్ పూర్తి చేశాం. ఇంకా కొన్ని చోట్ల రోలింగ్ చేసి లెవలింగ్ చేయాల్సి ఉంది. జీసీసీ గోదాం నుంచి చేపల మార్కెట్ కేవలం బీటీ రెన్యూవల్ ఉంటుంది.

- అశ్విన్ పీఆర్ ఏఈ

ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలి

జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్

నవతెలంగాణ - ములుగు



ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలనీ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ అన్నారు. రైతు పక్షపాతి,2లక్షల రుణ మాఫీ,500 బోనస్,15000 వేల రైతు బంధు అని కళ్ళబొల్లి మాయ మాటలు చెప్పి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను విస్మ రించిందని అన్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో కొను గోలు కేంద్రాల్లో పూర్తి స్థాయిలో ధాన్యాన్ని కొనుగోలు చేయకపోవడం చాలా బాధకారం అని అన్నారు. జిల్లాలో అనేక ప్రాంతాలలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలతో పంట తడిసి రైతులు చాలా నష్టా పోయారు అని వాపోయారు. మండలంలోని జంగాల పల్లి గ్రామానికి చెందిన మదా బోయేన దేవేందర్ అనే రైతు దాదాపుగా నెల రోజుల కిందట కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకు వస్తే అధికారులు సకా లంలో పంట కొనుగోలు చేయక అనేక రకాలుగా ఇబ్బంది లకు గురి చేసి చివరకు ధాన్యాన్ని వర్షం నీటిలో ఎతుకుంట్టు కన్నీరు కారుస్తూ బో రున విలపించారని గుర్తూ చేశారు. ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసు కోకపోవడం, వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ఇప్పటికైనా రైతులు పండించిన పంటను వెంటనే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని కోరారు.

జాతీయ రహదారిపై మళ్లీ ఇసుక లారీల పార్కింగ్

ఏఎస్పీ ఆదేశాలు బేఖాతర్

లారీలకు జరిమానా విధించిన ఎస్సై

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

ఎటురునాగారం ఇసుక క్వారీ సమీపాన గల జాతీయ రహదారిపై ఇసుక లారీలు మళ్లీ రహదారి పైననే పార్కింగ్ చేయబడ్డాయి. గత మూడు రోజుల క్రితం ఇసుక లారీలు జాతీయ రహదారిపై ఇరు వైపులా సుమారు రెండు కిలోమీటర్ల మేర విస్తరించి ఉండటంతో ఒకరి ప్రాణాలు బలైపోయాయి. ఈ విషయంపై స్థానిక ఏఎస్పీ మహేష్ గీతే బాబాసాహెబ్ లారీ డ్రైవర్లకు ఇసుక క్వారీ నిర్వాహకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. రహదారిపై లారీలు నిలిపితే కఠిన చర్యలు తీసుకుంటామని లారీ డ్రైవర్లను హెచ్చరించారు. అయినా డ్రైవర్లు ఏఎస్పీ హెచ్చరికలను పెడచెవిన



పెట్టారు. పద్ధతి మార్చుకొని ఇసుక లారీ డ్రైవర్లు ప్రతిరోజు ఇసుక క్వారీ సమీపంలో జాతీయ రహదారి పైననే ఇసుక లారీలను నిలిపివేసి ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలిగిస్తున్నారు. వాహనాల తనిఖీలో భాగంగా ఆదివారం సాయంత్రం ఎస్సై కృష్ణ ప్రసాద్ ఆ ప్రదేశానికి వెళ్లగా 63 లారీలు రహదారి పైన పార్కింగ్ చేయబడి ఉన్నాయి. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎస్ఐ ఇసుక లారీ డ్రైవర్లను తీవ్రంగా మందలించారు. 63 లారీలకు గాను 69,425 రూపాయలు జరిమానా విధించారు. రేపటి నుండి ఒక్క లారీ కనబడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇసుక క్వారీ ప్రదేశంలోనే లారీలను పార్కింగ్ చేసుకోవాలన్నారు. వాహనదారులు వారికి సంబంధించిన అన్ని అర్హత పత్రాలను తమ వెంట కలిగి ఉండాలన్నారు. లేనట్లయితే వాహనాలను లారీలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ తరలించడం జరుగుతుందన్నారు. ఇసుక క్వారీ మూసివేస్తేనే లారీలతో ప్రమాదాలు తగ్గుతాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా స్థానిక పోలీసులు భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

పరపతి సంఘాలతో ఆర్థిక అభివృద్ధి

నవతెలంగాణ-కాశిబుగ్గ

పరపతి సంఘాల ద్వారా సభ్యులు ఆర్థిక అభివృద్ధి సాధించాలని చంద్రవదన్ మెమోరియల్ పెరిక సేవా పరపతి సంఘం భవన నిర్మాణ దాతలు చింతకుంట్ల మాధవ్, చింతకుంట్ల కిరణ్ అన్నారు. ఆదివారం 26వ డివిజన్ చారుబౌలిలో పెరిక సేవ పరపతి సంఘం సమావేశం అధ్యక్షుడు శ్రీరామ్ రాజే శ్వర రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా మాధవ్, కిరణ్ మాట్లాడుతూ సభ్యులందరూ కలిసి కట్టుగా కృషి చేయడం వల్లనే పెరిక సంఘం 36 ఏండ్లుగా దినదిన అభివృద్ధి చెందుతుందన్నారు. సంఘం ద్వారా తీసుకున్న రుణాలను సభ్యులు సకాలంలో చెల్లించాలన్నారు. పెరిక సంఘానికి తమ తండ్రి చంద్రవదన్ జ్ఞాపకార్థం రూ.5లక్షలు ఇచ్చామని, భవిష్యత్‌లో సంఘ అభివృద్ధికి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సమావేశానంతరం మహిళలకు నాలుగు గ్రాముల బంగారం ఇచ్చారు. ఈ సందర్భంగా గతంలో ఉన్న కార్యవర్గాన్ని తిరిగి మరో సంవత్సరం కొనసాగాలని తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సంగతి సాంబయ్య, అప్పన మాధవరావు, రమేష్ గణేష్, జితేందర్, అశోక్, శ్రీనివాస్, నరసింహ మూర్తి, సరళ, జయప్రద, రజిని, దివ్య, సరస్వతి, కవిత, వీణ పాల్గొన్నారు.



నేడు ఈసెట్ ఫలితాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీటెక్, బీఈ, బీ ఫార్మసీ, బీఎస్సీ మ్యాథమెటిక్స్ కోర్సుల్లో 2024-25 విద్యాసంవత్సరంలో ద్వితీయ సంవత్సరంలో లాటరల్ ఎంట్రీ ద్వారా ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో ఈనెల ఆరో తేదీన నిర్వహించిన ఈసెట్ రాతపరీక్ష ఫలితాలు సోమవారం విడుదల కానున్నాయి. ఉన్నత విద్యామండలి చైర్మెన్ ఆర్ లింబాద్రి, ఓయూ వీసీ డి రవీందర్, ఉన్నత విద్యామండలి వైస్ చైర్మెన్లు వి వెంకటరమణ, ఎస్కే మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు హైదరాబాద్‌లోని ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఈ ఫలితాలను విడుదల చేస్తారు. ఈసెట్‌కు 24,272 మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా, 23,330 (96.12 శాతం) మంది అభ్యర్థులు పరీక్ష రాశారు.

హిందీ విద్వాన్ ధ్రువపత్రాలను పరిగణించాలి

- హిందీ ప్రచార సభ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి గాయిబువలీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాబాద్

కేంద్ర ప్రభుత్వ శాశ్వత గుర్తింపు ఉన్న హిందీ విద్వాన్ ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలని హిందీ ప్రచార సభ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి ఎస్ గాయిబువలీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. హిందీ పండిట్ ట్రెనింగ్ కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ శాశ్వత గుర్తింపునిచ్చిందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీ ప్రభుత్వం హిందీ విద్వాన్, హిందీ శిక్షక్ ప్రశిక్షక్ ధ్రువపత్రాలను డీఎస్సీ-2024కు పరిగణనలోకి తీసుకుంటున్నదని వివరించారు. పీజీటీ హిందీ, టీజీటీ హిందీ, స్కూల్ అసిస్టెంట్ హిందీ పోస్టులకు ఆయా ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకుందని పేర్కొన్నారు. హిందీ విద్వాన్ చదివిన విద్యార్థుల ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలివ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలోనూ 2017లో ప్రకటించిన టీఆర్టీ, గురుకుల ఉపాధ్యాయ పోస్టుల నియామకాల్లో హిందీ విద్వాన్ ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకుని ఉద్యోగాలిచ్చారని గుర్తు చేశారు. డీఎస్సీ-2024లో కూడా స్కూల్ అసిస్టెంట్ హిందీ, లాంగ్వేజ్ పండిట్ హిందీ పోస్టులకు దరఖాస్తు చేసేందుకు హిందీ విద్వాన్ పూర్తి చేసిన విద్యార్థులకు అవకాశం కల్పించాలని సూచించారు. ఆ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు సుమారు 35 వేల మంది ఉంటారనీ, వారికి న్యాయం చేయాలని కోరారు.

ప్రొపెల్ నాల్గవ సీజన్‌ను ప్రకటించిన అమెజాన్

నవతెలంగాణ - హైదరాబాద్



వినియోగదారుల ఉత్పత్తుల రంగంలో స్టార్టప్‌ల కోసం గ్లోబల్ బిజినెస్ యాక్సిలరేటర్ అయిన ప్రొపెల్ నాల్గవ సీజన్ ను ప్రారంభించినట్లు అమెజాన్ ఇండియా ప్రకటించింది. అభివృద్ధి చెందుతున్న భారతీయ బ్రాండ్లు, స్టార్టప్‌లు ఈ కామర్స్ ఎగుమతులను ఉపయోగించి ప్రపంచవ్యాప్తంగా కస్టమర్లను చేరుకోవడానికి పూర్తిస్థాయి మద్దతును అందించడానికి తీర్చిదిద్దబడిన వినూత్నమైన ప్రోగ్రామ్ ఇది. ప్రొపెల్ ఎస్4 అంతర్జాతీయ మార్కెట్లలో 50 స్టార్టప్ ప్రారంభానికి మద్దతు ఇస్తుంది. భారతదేశం నుండి గ్లోబల్ బ్రాండ్లను సృష్టించనుంది. దీనిలో పాల్గొనే స్టార్టప్‌లు ఏడబ్ల్యూఎస్ యాక్టివేట్ క్రెడిట్లు, ఆరు నెలల ఉచిత లాజిస్టిక్స్ మరియు అకౌంట్ మేనేజ్మెంట్ సపోర్ట్, అలాగే టాప్ 3 విజేతల కోసం అమెజాన్ నుండి 100కె డాలర్ల గ్రాంట్తో సహా 1.5 మిలియన్ డాలర్లకు పైగా విలువైన మొత్తం రివార్డులను గెలుచుకుంటాయి. పాల్గొనే స్టార్టప్‌లు భారతీయ ఆదాయ ఆధారిత ఫైనాన్సింగ్ సంస్థలైన క్లబ్, వెలాసిటీ, గెట్ వాన్టేజ్‌లతో కనెక్ట్ అవ్వడానికి కూడా అమెజాన్ సహాయం చేస్తుంది. ఇవి పాల్గొనే స్టార్టప్‌లకు తమ వ్యాపారాన్ని విస్తృత స్థాయిలో విస్తరించడానికి క్యూరేటెడ్ ఆఫర్ లను అందిస్తాయి. ప్రోగ్రామ్ కోసం అప్లికేషన్లు తెరవబడతాయి, జూన్ 9, 2024న ముగుస్తాయి. ఇది డెమో-డేతో ముగుస్తుంది. దీనిలో పాల్గొనేవారు తమ వ్యాపార ప్రతిపాదనలను ప్రముఖ విసి సంస్థలకు అందించడానికి, వారి కార్యకలాపాలను విస్తరించడానికి నిధులను పొందే అవకాశాన్ని పొందుతారు.

బీసీ గురుకుల

కళాశాలల్లో నేటి నుంచి సీట్ల భర్తీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ బీసీ సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాలల్లో అడ్మిషన్ల కోసం నిర్వహించిన ప్రవేశపరీక్ష ఫలితాలను ఆన్‌లైన్ https://mjpabcwreis.cgg.gov.inలో అందుబాటులో ఉంచామని తెలంగాణ మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ కోసం రాష్ట్రవ్యాప్తంగా 208 కేంద్రాల్లో ఏప్రిల్ 28న నిర్వహించిన ప్రవేశ పరీక్షలో మెరిట్ సాధించిన విద్యార్థులు తమకు కేటాయించిన కాలేజీల్లో సోమవారం నుంచి 30 లోగా రిపోర్ట్ చేయాలని పేర్కొన్నారు. ఎంపీసీలో 8,624, బైపీసీలో 6,463, ఎంఈసీలో 484, సీఈసీలో 2,676, హెచ్ఈసీలో 229 సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. బాలికల కోసం 9,841, బాలుర కోసం 8,635 సీట్లు కేటాయించగా, ప్రత్యేకంగా వృత్తి విద్యా కోర్సులైన - అగ్రికల్చర్, క్రాప్ ప్రొడక్షన్ (ఏసీపీ)లో 19 సీట్లు, కమర్షియల్ గార్మెంట్ టెక్నాలజీ (సీజీటీ) 11 సీట్లు, కంప్యూటర్ గ్రాఫిక్స్, యానిమేషన్ (సీజీఏ)లో 35 సీట్లు, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ (ఎంఎల్‌టీ) 76 సీట్లు, మల్టీపర్పస్ హెల్త్‌వర్కర్ (ఎంపీహెచ్‌డబ్ల్యూ)లో 92 సీట్లు, ఫిజియోథెరపీ (పీటీ)లో 12 సీట్లు, ప్రీ స్కూల్ టీచర్ ట్రెనింగ్ (పీఎస్‌టీటీ)లో 9 సీట్లు, టూరిజం, హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్ (టీ,హెచ్) లో 19 సీట్లు కలిపి మొత్తం 273 సీట్లు భర్తీ చేయనున్నామని పేర్కొన్నారు. బీసీ గురుకుల జూనియర్ కాలేజీ ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులందరూ వెబ్‌సైట్‌లో తమ ఫలితాలు సరిచూసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ విద్యార్థులకు ఉచితంగా ఉన్నత విద్య అందించే లక్ష్యంతో పనిచేస్తుందనీ, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

స్థానిక సంస్థల్లో

బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి

- ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ ఆదివారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. కుల గణనతర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరపాలని విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌కామారెడ్డి డిక్లరేషన్‌ను ప్రకటించిందని గుర్తు చేశారు. అందులో పొందుపర్చిన అంశాలను అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎంబీసీలను మోసం చేస్తే.. ఆ సమాజం ఊరుకోదని హెచ్చరించారు. బడ్జెట్‌లో బీసీలకు రూ. లక్ష కోట్లు కేటాయిస్తామనీ,ఎంబీసీలకు ప్రత్యేక మంత్రిత్వశాఖ ఏర్పాటు చేస్తామని వాగ్దానం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. సీఎం ఉద్దేశపూర్వకంగానే బీసీలను విస్మరిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలు చేయకపోతే..బీసీలంతా ఐక్యంగా ఉద్యమాలు చేయక తప్పదని హెచ్చరించారు.

అజ్ఞాత దళ నాయకులను

కోర్టులో హాజరుపర్చాలి : న్యూడెమోక్రసీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ అజ్ఞాత దళ నాయకులు ఎ రాజన్న, దేవిరెడ్డి జీవన్‌తోపాటు మరో నలుగురిని వెంటనే కోర్టులో హాజరు పర్చాలని ఆ పార్టీ సహాయ కార్యదర్శి సాదినేని వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వారిని వరంగల్ పోలీసులు అరెస్టు చేశారని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వారికి ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరుపర్చాలని డిమాండ్ చేశారు.

లెక్కా లేదు.. పత్రం లేదు..



- జనాభా లెక్కల నుంచి ఎన్ఎఫ్‌హెచ్ఎస్ వరకు ఇదే తీరు
- పాత లెక్కల మీదనే ఆధారపడి పథకాలు, కార్యక్రమాలు
- భారత్‌లో డేటాపై కొరవడిన విశ్వసనీయత, పారదర్శకత
- మోడీ సర్కారు తీరుపై నిపుణుల ఆందోళన

న్యూఢిల్లీ : ఒక ప్రభుత్వం తన పథకాలను, కార్యక్రమాలను అమలు చేయాలంటే అధికారిక గణాంకాలు తప్పనిసరి. ముఖ్యంగా, జన గణన అనేది ప్రతి దేశానికీ చాలా కీలకం. అలాగే, ప్రజలు ఆరోగ్య పరిస్థితుల గురించి తెలిజేసే జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే(ఎన్ఎఫ్‌హెచ్ఎస్) వంటివి కూడా అత్యంత ముఖ్యమైనవి. కానీ, భారత్‌లో కొన్నేండ్లుగా జన గణన జరగకపోవటం తీవ్ర పరిణామాలకు దారి తీస్తుందని నిపుణులు, విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు.

దేశంలో కోవిడ్-19 మహమ్మారి కారణంగా 2021 జనాభా గణన ఆలస్యమైంది. దీంతో మోడీ పాలనలో భారతదేశ జనాభా గురించి అధికారిక సమగ్ర డేటా లేకుండా మొత్తం దశాబ్దం గడిచిపోయిందని లాన్సెట్ ఇటీవలి సంపాదకీయంలో పేర్కొన్నది. భారత్‌లో తదుపరి జనాభా గణనను 2024లో ఎలక్ట్రానిక్ సర్వే నిర్వహిస్తారనే వాగ్దానం ఇంకా నెరవేరలేదని మెడికల్ జర్నల్ వివరించింది. భారత జాతీయ డేటాలోని శూన్యత భారత జనాభా లెక్కలకే పరిమితం కాలేదు. నేషనల్ ఫ్యామిలీ అండ్ హెల్త్ సర్వే-6 (ఎన్ఎఫ్‌హెచ్ఎస్-6), అఖిల భారత గృహ వినియోగ వ్యయ సర్వే వంటివి కూడా ఈ జాబితాలో ఉన్నాయి. ఈ లెక్కలకు సంబంధించిన జాప్యమనేది ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై పడుతున్నది. సరైన లెక్కలు తేలకపోవటంతో దాని ప్రభావం పేద, మధ్య తరగతి ప్రజలపై పడుతున్నదని నిపుణులు విశ్లేషకులు అంటున్నారు. ఏప్రిల్‌లో ప్రచురించబడిన లాన్సెట్ సంపాదకీయం భారత్‌లో డేటా పారదర్శకత లేకపోవడం దేశ ప్రజలను దెబ్బతీయడమే కాకుండా ప్రజాస్వామ్యానికి చేటు చేస్తుందని వివరించింది.

నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జాతీయ డేటా ప్రధాన వనరుల చుట్టూ పారదర్శకత క్షీణించడం వలన డేటా నాణ్యత, జవాబుదారీతనం నిర్ధారించడం చాలా కష్టమైంది. "ఒక దేశానికి జనాభా లెక్కలు, ఆరోగ్య సర్వే వ్యవస్థ(డీహెచ్ఎస్) చాలా కీలకం. ఇది ప్రభుత్వ చర్యలో భాగం" అని నిపుణులు అంటున్నారు. దేశంలో కోవిడ్-సంబంధిత మరణాల వాస్తవ సంఖ్యను ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) వెల్లడించగా.. దానిని భారత ప్రభుత్వం తోసిపుచ్చిందని వారు గుర్తు చేస్తున్నారు. అయితే, భారత ప్రభుత్వం స్వతంత్ర అధ్యయనాలను విమర్శించినప్పటికీ, వాస్తవ మరణాలపై దాని స్వంత అధికారిక డేటాను బహిర్గతం చేయలేదని వారు అంటున్నారు.

భారత్‌లో 11 సంవత్సరాలలో జనాభా గణన జరగకపోవటంపై నిపుణులు, విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాగే, రక్తహీనత, వైకల్యంపై కీలకమైన ప్రశ్నలను ఎటువంటి వివరణ లేకుండా ఎన్ఎఫ్‌హెచ్ఎస్-6 నుంచి తొలగించటమేంటనీ వారు ప్రశ్నిస్తున్నారు. ఎన్ఎఫ్‌హెచ్ఎస్ డేటా తరచుగా టీకా రేటు, సంతానోత్పత్తి రేటు, పోషకాహారం తీసుకోవటం, పూర్వ, ప్రసవానంతర ఆరోగ్య సంరక్షణ వంటి సాధారణ అంశాలను అర్థం చేసుకోవడానికి ఉపయోగించబడుతుంది. ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ఫలితాలను చూపుతున్నాయో లేదో అంచనా వేయటానికి కూడా ఇది సహకరిస్తుందని ఆరోగ్య నిపుణులు, విశ్లేషకులు చెప్పారు.

అయితే, గణనలు సరైన సమయంలో జరగక పోవటంతో పాత లెక్కలపై ఆధారపడాల్సిన దుస్థితి ఏర్పడుతున్నదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2011లో జరిగిన జనాభా లెక్కలపై ఆధారపడి కార్యక్రమాలు, పథకాలను నిర్వహించాల్సిన దుస్థితి ఏర్పడిందని వారు అంటున్నారు. 2021లో జరగాల్సిన జన గణను ఆ తర్వాత పరిస్థితులు సద్దుమణిగినా కూడా మోడీ సర్కారు నిర్వహించకపోవటం శోచనీయమని చెప్తున్నారు. "దేశంలో చాలా పాలసీలు ఇప్పుడు కాలం చెల్లిన, దశాబ్దాల నాటి డేటాపై ఆధారపడి ఉన్నాయి. ఈ డేటా ఆధారంగా పాలసీలను రూపొందిస్తున్న వ్యక్తుల ప్రస్తుత స్థితిని మీరు లెక్కించడం లేదు" అని గ్లోబల్ అభివృద్ధి పరిశోధకుడు, ఆక్స్‌ఫామ్ ఇండియాలో మాజీ ప్రధాన పరిశోధకులు వర్ష శ్రీరామ్ తెలిపారు. కాగా, ప్రభుత్వంలోని విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం అక్టోబర్ 2024కి ముందు జనాభా గణన-సేకరణ కసరత్తు ప్రారంభమయ్యే అవకాశం లేదు.

> అభివృద్ధి చెందిన దేశాలన్నింటికీ ఉమ్మడిగా ఉన్న విషయం.. వారు వ్యవస్థలో ఒక బలమైన డేటా మౌలిక సదుపాయాలను కలిగి ఉన్నారు. బలమైన డేటా సిస్టమ్ లేకుండా అభివృద్ధి చెందిన దేశంగా పరిగణించటం కష్టం. కాబట్టి, జనాభా గణన, రిజిస్ట్రేషన్లు, సర్వేలు చాలా కీలకం అని నిపుణులు చెప్తున్నారు. భారతదేశ డేటాపై నమ్మకం పడిపోవటానికి ప్రధాన కారణం జవాబుదారీతనం కోసం ఫ్రేమ్‌వర్క్ లేకపోవటమేనని నిపుణులు నొక్కి చెప్పారు. జాతీయ డేటా ప్రధాన వనరుల చుట్టూ పారదర్శకత క్షీణించటంతో డేటా నాణ్యత, జవాబుదారీతనం నిర్ధారించటం చాలా కష్టమైందని చెప్తున్నారు.

సుందరయ్య జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం

వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఆదర్శ ప్రజానేత పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటితరానికి స్ఫూర్తిదాయకమని వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ సుందరయ్య పార్క్ అధ్యక్షులు రూపుల వివేక్ అన్నారు. ఆదివారం హైదరాబాద్‌లో ఆ క్లబ్ ఆధ్వర్యంలో పార్కులోని సుందరయ్య విగ్రహానికి పూల మాలలేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశలోనే స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సుందరయ్య నిజాం రాచరిక పరిపాలనకూ, భూస్వాముల దాష్టీకాలకు వ్యతిరేకంగా జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారని తెలిపారు. పేదలనే తన పిల్లలుగా భావించి కించిత్తు స్వార్థం లేకుండా నిస్వార్థంగా, నిరాడంబరంగా తుది శ్వాస వరకు ప్రజాసంక్షేమం కోసం పాటుపడిన గొప్ప యోధుడు ఆయన అని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ రాజకీయాలకు అతీతంగా ఆయన నుండి స్ఫూర్తి పొందాలన్నారు రాజకీయాలంటే ప్రజాసేవ అని రుజువు చేసిన సుందరయ్యను స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం ఆయన అడుగుజాడల్లో పయనించాలన్నారు. కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ మాజీ ప్రెసిడెంట్ వి నాగభూషణం పార్క్ జనరల్ సెక్రెటరీ వెంకటస్వామి గౌడ్, పార్కు మాజీ ప్రెసిడెంట్ సలిపెల రమేష్ రెడ్డి, సీనియర్ వాకర్ సభ్యులు ఐలినేని కిషన్ రావు, రవికుమార్ సాగర్ రెడ్డి, రాఘవరెడ్డి,కందుకూరి నర్సిహ్మ, మనోహర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, నారాయణ అంజయ్య, నారాయణ గౌడ్, వాకర్స్ క్లబ్ సభ్యులు తీగల సాగర్, టీ స్కైలాబ్ బాబు, కోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ మేయర్, కార్పొరేటర్లపై

కాంగ్రెస్ దాడికి హరీశ్‌రావు ఖండన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాబాద్



పీర్జాదిగూడ మున్సిపల్ మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి, కార్పొరేటర్లపై కాంగ్రెస్ దాడి చేయడాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు ఖండించారు. ఎక్స్ వేదికగా ఆయన ఆదివారం స్పందించారు. ఔటర్‌రింగ్ రోడ్డుపై 20 కార్లతో వారిని వెంబడిస్తూ భయభ్రాంతులకు గురిచేశారని తెలిపారు. డీజీపీ, రాచకొండ కమిషనర్ వెంటనే పీర్జాదిగూడ మేయర్, కార్పొరేటర్లకు భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఇలా దాడులకు పాల్పడడం గర్హనీయమని విమర్శించారు. ఇలాంటి దాడులకు పాల్పడితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.



గురుకులాలకు

పూర్వ వైభవం తీసుకురావాలి

- విశ్రాంత ఐఏఎస్ విజయకుమార్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

గురుకుల వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం మరింత బలోపేతం చేయటం ద్వారా వాటికి పూర్వ వైభవం తీసుకురావాలని రిటైర్డ్ ఐఏఎస్ విజయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణ గురుకుల ప్రిన్సిపాల్ అసోసియేషన్ ప్రథమ వార్షికోత్సవ సమావేశం ఆదివారం హైదరాబాద్‌లోని డిక్కీ కార్యలయంలో జరిగింది. టీజీపీఏ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రౌతు అజయ్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో విజయకుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ , పదో తరగతి పరీక్షా ఫలితాల్లో గురుకులాలు మంచి ఫలితాలు సాధిస్తున్నాయన్నారు. విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి అవి ఎంతగానో తోడ్పడుతున్నాయని వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ పరమశివ చొక్కాలింగం, ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ బొల్ల రాజు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా వివిధ గురుకులాలో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన ప్రిన్సిపాళ్లని సన్మానించారు.

40 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీ అమలు చేయాలి

- ఎస్టీయూ ప్రధాన కార్యదర్శి సదానందంగౌడ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాబాద్



ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే 40 శాతం ఫిట్‌మెంట్‌తో రెండో పీఆర్సీని అమలు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి సదానందంగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎస్టీయూ భవన్‌లో ఆ సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బి రవి అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సదానందంగౌడ్ మాట్లాడుతూ జాతీయ ఉపాధ్యాయ విద్యామండలి (ఎన్‌సీటీఈ) నుంచి టెట్‌పై సానుకూలమైన వివరణ రావడంతోపాటు ఎస్జీటీలకు టెట్ నుంచి మినహాయింపునిస్తూ హైకోర్టు ఉత్తర్వులిచ్చిన నేపథ్యంలో వెంటనే ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీస్ నిబంధనల్లేక, పర్యవేక్షణాధికారి పోస్టులు భర్తీ కాక విద్యాశాఖలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు శాపంగా మారిన 317 జీవోపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇప్పటికే నాలుగు డీఏలు పెండింగ్‌లో ఉన్నాయని, కనీసం రెండు వెంటనే విడుదల చేయాలని చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యా వాలంటీర్లు, పాఠశాల పారిశుధ్య కార్మికులను నియమించాలని కోరారు. ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో పేర్కొన్న మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ-కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న వివిధ రకాల బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. అన్ని రకాల గురుకుల, ఆశ్రమ, మోడల్ స్కూళ్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ట్రెజరీల ద్వారా వేతనాలు చెల్లించాలనీ, వారికి బదిలీలు, పదోన్నతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఆట సదయ్య, సంఘ మాస పత్రిక చీఫ్ ఎడిటర్ ఎల్ఎం ప్రసాద్, నాయకులు జుట్టు గజేందర్, ఎం రంగారావు, శ్రీధర్ రావు, పోల్ రెడ్డి ఆర్ సుధాకర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, మాతంగి శంకర్, బి రవీంద్ర, శ్రీనివాస్ రెడ్డి, కృష్ణా రెడ్డి, శీతల్ చౌహాన్, ప్రేమ్ కుమార్‌తోపాటు 33 జిల్లాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

సొంత జిల్లాలోనే టెట్ కేంద్రాలు

- ఎస్ఎఫ్ఐ డిమాండ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాబాద్

ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) పరీక్షా కేంద్రాలను దూర ప్రాంతాల్లో కేటాయించడం సరికాదని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కమిటీ విమర్శించింది. సొంత జిల్లాలోనే వాటిని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, కార్యదర్శి టి నాగరాజు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. టెట్‌కు దరఖాస్తు చేసిన సందర్భంలో సొంత జిల్లాలో కేంద్రాల కేటాయింపు కోసం ఆప్షన్లు ఇచ్చినా ఆన్‌లైన్ పరీక్ష పేరుతో హైదరాబాద్‌లో పరీక్ష కేంద్రాలు కేటాయించడం సరికాదని తెలిపారు. సొంత జిల్లాలో పరీక్ష కేంద్రాలు కేటాయించి అభ్యర్థులకు ఇబ్బందుల్లేకుండా చూడాలని కోరారు. గతం కంటే పరీక్ష ఫీజును రూ.400 నుంచి రూ.వెయ్యికి పెంచిన ప్రభుత్వం పరీక్షా కేంద్రాలను దూరప్రాంతాలకు కేటాయించడం వల్ల ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల కేటాయింపుపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని సూచించారు.

ఇజ్రాయెల్-హమాస్ చర్చలలో 'ప్రతిష్టంభన'

మీడియా



జెరూసలెం : ఇజ్రాయెల్, హమాస్ మధ్య జరుగుతున్న శాంతి చర్చలు తీవ్ర విభేధాల కారణంగా నిలిచిపోయాయని ఇజ్రాయెలీ బ్రాడ్‌కాస్టర్ కాన్ వార్తాసంస్థ అనామక మూలాలను ఉటంకిస్తూ నివేదించింది. కతార్, ఈజిప్టుల మధ్యవర్తిత్వంతో కొనసాగుతున్న చర్చలలో "ప్రతిష్టంభన" ఏర్పడిందని హారెట్జ్ పత్రిక ధ్రువీకరించింది. గత అక్టోబరులో గాజాలోని హమాస్ మిలిటెంట్లు ఇజ్రాయెల్ భూభాగంలోకి చొరబడి 1,200 మందిని చంపి, వందలాది మందిని అపహరించారు. వారిలో ఎక్కువ మంది పౌరులు, అందుకు ప్రతీకారంగా ఇజ్రాయెల్ సైన్యం జనసాంద్రత కలిగిన పాలస్తీనియన్ భూభాగం గాజాపైన అప్పటి నుంచి భారీ వైమానిక బాంబు దాడులను చేస్తోంది. గాజాలోని హమాస్-నియంత్రిత ఆరోగ్య అధికారుల ప్రకారం ఇజ్రాయెల్ సైనిక ఆపరేషన్ 35,000 మంది పాలస్తీనియన్ల ప్రాణాలను బలిగొంది. దాదాపు 80,000 మంది గాయపడ్డారు.

ఖతారీ, ఈజిప్షియన్, అమెరికా మధ్యవర్తిత్వంలో కాల్పుల విరమణకు ఇరువర్గాలు అంగీకరించేలా చేయటానికి నెలల తరబడి ప్రయత్నిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు ఆ ప్రయత్నాలు స్పష్టంగా ఫలించలేదు. "ఈజిప్ట్, ఖతార్ లు హమాస్ వాదనను సమర్థించటం వల్ల" చర్చలు "ప్రస్తుతం జరగడం లేదు" అని కాన్ శుక్రవారం తన నివేదికలో ఆరోపించింది. కాన్ మీడియా సంస్థ ప్రకారం, బందీలను విడుదల చేయడానికి బదులుగా కాల్పుల విరమణను పాటించాలని మధ్యవర్తులు సూచించారు.

పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్, ఇజ్రాయెల్ మధ్య "తీవ్ర స్థాయిలో" అభిప్రాయ భేదాలు ఉన్నాయని, ప్రత్యేకించి ప్రతి ఒక్కటి "యుద్ధం ముగింపు"ని ఎలా నిర్వచించాలనే దానిపై కాన్ దాని అనామక మూలాలను ఉటంకిస్తూ పేర్కొంది. గ్రూప్ అభ్యర్థన మేరకు ఖైదు చేయబడిన హమాస్ మిలిటెంట్లను బేషరతుగా విడుదల చేయడానికి ఇజ్రాయెల్ నిరాకరించడం వివాదాస్పదమైన మరొక ప్రధాన అంశంగా ఉంది. చర్చలు "ప్రస్తుతం ప్రతిష్టంభనలో ఉన్నాయి. ఎటువంటి పురోగతి లేదు" అని చర్చల గురించి తెలిసిన పేరులేని విదేశీ మూలాన్ని ఉటంకిస్తూ శనివారంనాడు ఇజ్రాయెల్ వార్తా పత్రిక హారెట్జ్ నివేదించింది.

ఇటీవలి వారాలలో "కొంత కదలికను" చూశామని, అయితే "దురదృష్టవశాత్తు విషయాలు సరైన దిశలో కదలటం లేదని" మంగళవారం ఖతార్ ప్రధాన మంత్రి, షేక్ మొహమ్మద్ బిన్ అబ్దుల్‌రహ్మాన్ అల్ థానీ వెల్లడించాడు. "ప్రస్తుతం, మేము దాదాపు ప్రతిష్టంభన స్థితిలో ఉన్నాము" అని అతను చెప్పాడు. "యుద్ధాన్ని ముగించాలని కోరుకునే ఒక పార్టీ ఉంది, అది బందీల గురించి మాట్లాడుతుంది. బందీల విడుదలను కోరుకునే పార్టీ ఉంది. అది యుద్ధాన్ని కొనసాగించాలని కోరుకుంటుంది" అని షేక్ అల్ థానీ అన్నాడు. ఈ ప్రాథమిక సమస్యపై ఇజ్రాయెల్, హమాస్ ఒక అవగాహనకు రాకపోతే చర్చల పురోగతిపై పెద్దగా ఆశ లేదని ఆయన హెచ్చరించాడు. ఇజ్రాయెల్ చిత్తశుద్ధితో శత్రుత్వానికి ముగింపు పలకాలని కోరుతున్నదా? అని కూడా ఖతార్ ప్రధాని ప్రశ్నించాడు.

ఉక్రెయిన్ యుద్ధంపై అమెరికా

'ఇతరులను నిందించటం మానుకోవాలి' - చైనా



బీజింగ్ : ఉక్రెయిన్ సంక్షోభానికి అమెరికా విధానాలే ప్రత్యక్ష కారణమని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి వాంగ్ వెన్‌బిన్ శుక్రవారం మాట్లాడుతూ అన్నాడు. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు చైనా సహాయ, సహకారాలను అందిస్తున్నదన్న అమెరికా ఆరోపణకు సమాధానంగా చైనా ఈ ప్రకటన చేసింది. "రష్యా రక్షణ రంగాన్ని బలోపేతం చేయటం" ద్వారా "యూరోపియన్ భద్రతకు అతిపెద్ద ముప్పును పెంచుతూ" చైనా పశ్చిమ దేశాలతో బలమైన సంబంధాలను కలిగివుండలేదని గురువారం అమెరికా విదేశాంగ శాఖ ప్రతినిధి వేదాంత్ పటేల్ పేర్కొన్నాడు. ఈ ఆరోపణకు ప్రతిగా, "చైనాపై నిందలు మోపడం మానేయండి. చైనా, ఐరోపా మధ్య చీలికను తేవటానికి ప్రయత్నించవద్దు" అని వాంగ్ అమెరికాను కోరాడు.

"అమెరికా ఇప్పటికీ ప్రచ్ఛన్న యుద్ధకాల మనస్తత్వాన్ని వదులుకోవటం లేదు. అందువల్లనే ఉక్రెయిన్ సంక్షోభం తీవ్రతరం కావడానికి దారితీసింది" అని అతను చెప్పాడు. రష్యా, ఉక్రెయిన్‌ల మధ్య వివాదంలో వాషింగ్టన్ స్పష్టంగా "శాంతిని కోరుకునే బదులు శత్రువుల కోసం వెతుకుతోంది" అని చైనా ప్రతినిధి వాదించాడు. నిరాధారమైన ఆరోపణలతో "అగ్నికి ఆజ్యం పోయడం" ఆపాలని, అందుకు బదులుగా సంక్షోభానికి ఒక "రాజకీయ పరిష్కారాన్ని కనుగొనడంలో నిజమైన సహకారం అందించడం ప్రారంభించండి" అని అతను అమెరికా అధికారులను కోరాడు. "ఉక్రెయిన్ సంక్షోభానికి చైనా కారణం కాదు. మేము శాంతి, సంభాషణల వైపు ఉన్నాము. శాంతి చర్చలను ప్రోత్సహించడానికి కట్టుబడి ఉన్నాము. సమతుల్య, ప్రభావవంతమైన, స్థిరమైన యూరోపియన్ భద్రతా నిర్మాణానికి మేము చురుకుగా మద్దతు ఇస్తున్నాము" అని వాంగ్ పేర్కొన్నాడు.

బీజింగ్ ఉక్రెయిన్ వివాదంపై తటస్థ విధానాన్ని కొనసాగించింది. రష్యాపై ఆంక్షలు విధించాలని పాశ్చాత్య దేశాల ఒత్తిడిని తిరస్కరించింది. మాస్కోతో ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడం, పరస్పర వాణిజ్యాన్ని విస్తరించడం కొనసాగించింది. చైనా నుంచి రష్యాకు జరుగుతున్న ఎగుమతుల్లో ద్వంద్వ-వినియోగ భాగాలు ఉంటున్నాయని, అవి ఆయుధాల తయారీకి ఉపయోగపడి రష్యా రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాయని అమెరికా, దాని నాటో మిత్రదేశాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఎగుమతులను ఆపకపోతే చైనాపై మరిన్ని ఆంక్షలు విధిస్తామని అమెరికా పదేపదే బెదిరిస్తోంది.

అయితే తాము రష్యాకుగానీ, ఉక్రెయిన్‌కు గానీ ఆయుధాలను విక్రయించడం లేదని, రష్యా, చైనా మధ్య కొనసాగుతున్న "సాధారణ" వాణిజ్య, ఆర్థిక సంబంధాలను అమెరికా "అసమంజసంగా" విమర్శిస్తూ అమెరికా ఉక్రెయిన్‌కు బిలియన్ల డాలర్ల సహాయాన్ని అందిస్తున్నదని వాంగ్ విమర్శించాడు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ప్రస్తుతం చైనాలో అధికారిక పర్యటనలో ఉన్నాడు. అక్కడ అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యాడు. వారివురూ ఉక్రెయిన్ వివాదంపై తమ వైఖరిని పునరుద్ఘాటించారు. అది "రాజకీయ మార్గాల ద్వారా పరిష్కరించబడాలి" అని గురువారం వారు విడుదల చేసిన ఓ సంయుక్త ప్రకటన పేర్కొంది.